# నేటి నిజం

website2:www.netinijam.com

హైదరాబాద్ బుధవారం 6-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:100 పేజీలు:6 వెల: రూ.1/-


## జనవరి 6, 7 తేదీల్లో టీఎస్‌పీఎస్సీ పరీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);జనవరి 6, 7 తేదీల్లో పరీక్షను నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ తెలిపింది. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ, వసతులు, నిబంధనలు తదితర అంశాలపై 33 జిల్లా కలెక్టర్లకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితారామచంద్రన్ పలు సూచనలు చేశా రు. ఇంతకుముందు గుర్తించిన పరీక్ష కేంద్రాల్లోనే పరీక్షలు జరుగుతాయని, అందులో మార్పులు, చేర్పులుంటే తమకు తెలియజేయాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలని, అక్కడే కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ తెరిచి పంపిణీ చేయాలని, ఓఎంఆర్ షీట్లు లెక్కించడం, ప్యాక్ చేయడం, సీల్ వేయడం వంటివన్నీ జరగాలని వివరించారు. పరీక్ష కేంద్రాలను ఈ నెల 7లోగా ఫైనల్ చేసి, టీఎస్‌పీఎస్సీకి నివేదించాలని ఆదేశించారు. గ్రూప్-2 పరీక్షను ఈ ఏడాది ఆగస్టు 29, 30న నిర్వహించాల్సి ఉన్నది. అభ్యర్థుల కోరిక మేర కు పరీక్షను కమిషన్ వాయిదా వేసి, నవంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో మరోసారి వాయిదా పడిన విష్యం తెలిసిందే



హైదరాబాద్, డిసెంబర్ 5: హైదరాబాద్ - తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు.. ఢిల్లీలో కెసి వేణుగోపాల్ తెలంగాణ సిఎల్పీ నేతగా రేవంత్ రెడ్డిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు.. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికకు

# తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి

### 7న ప్రమాణస్వీకారం

సంబంధించి నిన్న సీఎల్పీ భేటీ జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా రేవంత్ రెడ్డిని ఖరారు చేసినట్లు తెలిపారు. ఎల్లుండి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. సీనియర్లందరికీ ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నేతలు అందరూ టీమ్ వర్క్ చేస్తారని చెప్పారు. సీఎల్పీ సమావేశంలో మూడు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు. దీంతో పదేళ్ల విరామం తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుంది.. ఇక రేవంత్ రెడ్డి ఏడో తేదిన రేవంత్ ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేయనున్నారు.. కాగా, ఢిల్లీలో రోజంతా ఎడతెగని చర్చలు కొనసాగింది. ఈ నేపథ్యంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ని అధిష్టానం తక్షణం ఢిల్లీకి రావాలసిందిగా ఆదేశించింది.. దీంతో హైదరాబాద్ లోని ఎల్లా హోటల్ లో గెలిచిన ఎమ్మెల్యేలతో పాటు ఉన్న రేవంత్ హస్తినకు పయనమవుతున్నారు.. కాగా నేటి ఉదయం పరిశీలకుడు డికె, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మానిక్ రావు ఠాక్రేలు సిఎల్పీ సమావేశ వివరాలను ఖర్గే,రాహుల్, కెసి వేణుగోపాల్ లకు వివరించారు. సిఎల్పీ నేత ఎంపికపై అదిష్టానం నేడంతా ఎడతెగని చర్చలు జరిపింది. ఈ నేపథ్యంలోనే ఉత్తమ్ కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క్ లు రాహుల్ , ఖర్గే, కెసి వేణుగోపాల్, లతో చర్చలు జరిపారు.. దీని తర్వాతే రేవంత్ ను తక్షణం ఢిల్లీకి రావాలసిందిగా అధిష్టానం కోరింది.. ఇదే సమయంలో రేవంత్ రెడ్డి సిఎల్పీ నాయకుడిగా నియమించినట్లు కెసి వేణుగోపాల్ ప్రకటించారు.

# సీఎం రేవంత్ రెడ్డి .. రాజకీయ ప్రస్థానం ...

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) : తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎల్లుండి ప్రమాణం చేయనున్నారు. గురువారం ఉదయం 10:28 గంటలకు రేవంత్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి అధికారికంగా ప్రకటించారు.

### రేవంత్ రెడ్డి కుటుంబ నేపథ్యం..

అనుముల రేవంత్ రెడ్డి..1969 ఆగస్టు 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డి పల్లెలో.. దివంగత నరసింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులకు జన్మించారు. రేవంత్ రెడ్డికి మొత్తం ఆరుగురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన రేవంత్ రెడ్డి? ఇంటర్ ఓ ప్రైవేట్ కాలేజీలో పూర్తి చేశారు.

అనంతరం డిగ్రీ చేసేందుకు హైదరాబాద్ వచ్చారు. ఉస్మానియా అనుబంధ కాలేజీ ఏవీ కాలేజీలో డిగ్రీ(ఫైన్ ఆర్ట్స్) పూర్తి చేశారు. చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలున్న రేవంత్? పాఠశాలలో చదివే రోజుల్లోనే స్టూడెంట్ లీడర్ ఉన్నారు. దూకుడుగా, చురుకుగా ఉండే రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలపై పోరాడేవారు. ఏబీవీపీ స్టూడెంట్ యూనియన్‌లో మెంబర్‌గా చేశారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత పెయింటర్‌గా కొంతకాలం పనిచేశారు. ఆ తర్వాత సోదరుడితో కలిసి ప్రిటింగ్ ప్రెస్ స్టార్ట్ చేశారు. అది విజయవం తం అవ్వడంతో.. రియల్ ఎస్టేట్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆర్థికంగా నిలదొక్కుకున్న రేవంత్ రెడ్డి.. ఎన్నో సేవాకార్యక్రమాలు చేశారు. 1992లో కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీమంత్రి జైపాల్ రెడ్డి సోదరుడి కుమార్తె గీతారెడ్డిని ప్రేమవివాహం చేసుకున్నారు రేవంత్ రెడ్డి. వీరికి ఒక కుమార్తె ఉన్నారు. ఆర్ఎస్ఎస్‌ను వీడిన రేవంత్ రెడ్డి తెలుగు దేశం పార్టీలో చేరారు. టీడీపీ నుంచి బయటకు వచ్చి కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గుచూపారు రేవంత్ రెడ్డి. 2001-02 మధ్య టీఆర్ఎస్ కార్యకర్తగా పనిచేశారు. ఆ తర్వాత 2004లో కల్వకుర్తి టికెట్ ఆశించినా.. కూటమి పొత్తుల్లో భాగంగా ఆ సీటు రేవంత్‌కు దక్కలేదు. 2006లో జడ్పీటీసీ ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇస్తారని భావించినా మళ్లీ నిరాశే ఎదురైంది. దీంతో టీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన రేవంత్ రెడ్డి.. 2008లో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. రాజకీయ దిగ్గజాలు కేసీఆర్, వైఎస్ఆర్ వ్యూహాలను చిత్తుచేసి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. అప్పుడే రేవంత్ రెడ్డి పేరు రాష్ట్ర వ్యాప్తంగా మార్మోగింది. ఎమ్మెల్సీగా గెలిచిన రేవంత్ రెడ్డి.. తనకు ఎంతో ఇష్టమైన టీడీపీలో చేరారు. టీడీపీలో యాక్టివ్‌గా పనిచేసిన రేవంత్ రెడ్డికి? చంద్రబాబు 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ టికెట్ కేటాయించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ అనూహ్యంగా ఓటమి పాలైనా.. రేవంత్ రెడ్డి విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో గెలుపొందిన రేవంత్.. 2018లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు.

### ఓటుకు నోటు కేసులో..

2015లో తెలంగాణ శాసన మండలి ఎన్నికల సందర్భంగా టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయాలంటూ.. నామినేట్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌కు రేవంత్‌రెడ్డి లంచం ఇవ్వజూపారంటూ ఒక స్టింగ్-ఆపరేషన్ వీడియోతో సహా ఆరోపణలు రావటంతో ఏసీబీ ఆయన్ను అరెస్టు చేసింది. 45 రోజులకు పైగా జైలు జీవితం గడిపి బెయిల్‌పై విడుదలయ్యారు. 2017లో టీడీపీకి గుడ్‌బై చెప్పి.. మరికొందరు టీడీపీ నాయకులతో సహా ఢిల్లీకి వెళ్లి రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### 2017లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రేవంత్..

అయితే తెలంగాణలో మారిన రాజకీయ పరిస్థితులు, టీడీపీలోనే ఉంటే



రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగే ఛాన్స్ లేదని భావించిన రేవంత్ రెడ్డి 2017 అక్టోబర్‌లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ కొడంగల్ నుంచి బరిలోకి దిగిన రేవంత్ రెడ్డి.. టీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిపై ఓటమి పాలయ్యారు. అయితే రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిటెండ్‌గా నియమించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసిన రేవంత్ రెడ్డి.. టీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిపై 10,919 ఓట్ల తేడాతో గెలుపొంది మొదటిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు.

## చంద్రయాన్-3 ప్రొపల్షన్ మాడ్యూల్ కక్ష్యను విజయవంతం: ఇస్రో

బెంగళూరు డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: యావత్ భారతావని సగర్వంగా తలెత్తుకునేలా చేసిన చంద్రయాన్-3 మిషన్‌పై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తాజా సమాచారాన్ని పంచుకుంది. చంద్రయాన్-3 ప్రొపల్షన్ మాడ్యూల్ కక్ష్యను విజయవంతంగా మార్చినట్టు ప్రకటించింది. " అరుదైన ప్రయోగంలో ప్రొపల్షన్ మాడ్యుల్‌ను చంద్రుడి కక్ష్య నుంచి భూకక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టాం. ఒక కక్ష్య పెంపు విన్యాసం, ఒక ట్రాన్స్-ఎర్త్ ఇంజెక్షన్ ప్రక్రియల ద్వారా ప్రొపల్షన్ మాడ్యులను భూకక్ష్యలో ప్రవేశపెట్టాం" అని వివరించింది.

మేరకు 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. భవిష్యత్‌లో చేపట్టనున్న ప్రయోగాల కోసం చంద్రయాన్-3 ప్రొపల్షన్ మాడ్యూల్‌ను తిరిగి భూకక్ష్యలోకి తీసుకొచ్చామని వివరించింది. చంద్రుడి నుంచి భూమికి తీసుకొచ్చే ప్రణాళికలు, వాటి అమలుపై పనిచేస్తున్నామని తెలిపింది. ఇలాంటి విన్యాసాల కోసం సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌ను అభివృద్ధి చేసతున్నామని, తాజాగా చేపట్టింది ప్రాథమిక ప్రయోగమని ప్రకటనలో పేర్కొంది. చంద్రుడి ఉపరితలంపై ప్రొపల్షన్ మాడ్యూల్ నియంత్రణ కోల్పోకుండా ప్రయత్నిస్తున్నామని, తద్వారా అంతరిక్షంలో శిథిలాలు ఏర్పడకుండా జాగ్రత్తలు ప్రయత్నిస్తున్నామని ఇస్రో వివరించింది.

## సంపత్ కుటుంబాన్ని ఓదార్చిన కెటిఆర్ .. అన్ని విధాల అండగా ఉంటామని భరోసా



జనగామ, డిసెంబర్ 5: బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డిని పార్థివదేహానికి ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులు అర్పించారు.. సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పాగాల సంపత్‌రెడ్డి హఠాన్మరణం బాధాకరం అన్నారు. 14 ఏళ్లు కేసీఆర్ గారి వెంట సైనికుడిలా ఉండి పని చేశారని, సంపత్‌రెడ్డి మరణం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను కలచి వేసిందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి క్రియాశీలకంగా పని చేశారని, పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తూ విజయవంతం చేశామన్నారు. సంపత్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్, పార్టీ శ్రేణుల తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంపత్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటన్న కేటీఆర్, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు..

రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల జెడ్పీచైర్మన్లు, జిల్లా అధ్యక్షులు పార్టీ కార్యాలయాల్లో ఘనంగా నివాళులు అర్పించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు ఇచ్చారు.

కాగా, సంపత్ రెడ్డి (55) సోమవారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. హనుమకొండలోని తన నివాసంలో చాయ్ తాగిన కొద్దిసేపటికే గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. జనగామ జిల్లా చిల్పూరు మండలం రాజవరం గ్రామానికి చెందిన సంపత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడిగా బీఆర్ఎస్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సంపత్ మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, రాజయ్య తదితరులు సంపత్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## రూ.2709 కోట్ల విలువైన ఎనిమి ప్రాపర్టీ షేర్లను అమ్మేశాం: కేంద్రం

న్యూఢిల్లీ: సుమారు రూ.2079 కోట్ల విలువైన ఎనిమి ప్రాపర్టీని అమ్మినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 1947 నుంచి 1962 మధ్య తమ ఆస్తుల్ని వదలేసి, చైనా, పాకిస్థాన్ పౌరసత్వం తీసుకున్న వారికి చెందిన సంపదను ఎనిమి ప్రాపర్టీగా పిలుస్తారు. దీనిపై కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రా ఇవాళ లోక్‌సభలో ప్రకటన చేశారు. ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ఆ ప్రాపర్టీకి చెందిన షేర్లను అమ్మేసినట్లు మంత్రి వెల్లడించారు. యూపీలోని 19 ఎనిమి ప్రాపర్టీలను అమ్మేశామని, వాటి షేర్ విలువ 2709 కోట్లు ఉన్నట్లు చెప్పారు. ప్రాపర్టీ అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని భారతీయ ఖాజానాలోకి జమ చేస్తారన్నారు. జిల్లా మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ వాల్యువేషన్ జరుగుతుందన్నారు. దేశంలో సుమారు 12,611 ఎనిమి ప్రాపర్టీలు ఉన్నాయని, వాటి విలువ కనీసం లక్ష కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**నేటి కందం- నేటికీ అందం**

నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం

జాంగలమును సహితమ్ము-ర
సాంగణముగ తీర్చిదిద్దు సత్సేవనమున్
సాంగోపాంగముగ నరసి
హోంగార్డుల నందరిని మహోదయు లనెదన్ ?



(డిసెంబరు 6 హోంగార్డుల దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

## టీఎస్ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన రావుల శ్రీధర్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 5: తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి రావుల శ్రీధర రెడ్డిరాజీనామా చేశారు.

మంగళవారం తన రాజీనామా లేఖను చీఫ్ సెక్రటరీ శాంతికుమారికి పంపిం చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 21 నెలలు పాటు టీఎస్ఈడబ్ల్యూఐడీసీ సంస్థ ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండేళ్లలో రాష్ట్రంలో అనేక విద్యాలయాలు, సంక్షేమ భవనాల నిర్మాణాలను భవిష్యత్ తరాలకు అందించడంలో సంస్థ ద్వారా చేసిన కృషి ఒక మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు.

అలాగే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అన్ని సదుపాయాల నడుమ అందించాలనే సంకల్పంతో పుట్టిన కేసీఆర్ మానసపుత్రిక మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా వాటి పనుల పర్యవేక్షణ కోసం జిల్లాల పర్యటనలో జిల్లా స్థాయి ఉన్నతాధికారుల నుంచి మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం ఒక మంచి అనుభవాన్ని మిగిల్చిందన్నారు.

విధి నిర్వాహణలో తనకి అండగా ఉన్న కేటీఆర్ హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎడతెరపిలేని వర్షాల నేపథ్యంలో సి.ఎస్. శాంతి కుమారి టెలీకాన్ఫరెన్స్

### -అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాన్ ప్రభావంతో ఉత్తర, దక్షణ తెలంగాణా జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తోపాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, హన్మ కొండ, వరంగల్, జనగాం, మహ బూబబాద్, సూర్యాపేట తదితర జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ, నేడు, రేపు రెండురోజు లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు వచ్చిన సందర్భంలో పాటించాల్సిన ప్రొటోకాల్స్ కు అనుగుణంగా తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు ఒక్కొక్క ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నావని పేర్కొన్నారు. ఇప్పటికే పూర్తిగా నిండిన చెరువులకు గండ్లు పడకుండా తగు ముందు జాగ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, రోడ్లు భవనాలు, పంచాయితీ రాజ్, రెవెన్యూ



శాఖ లు అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా వరదలు వచ్చే అవకాశం ఉన్నందున కాజ్-వె, లోతట్టు ప్రాంతాల వద్ద తగు జాగ్రత చర్యలు చేపటాలని అన్నారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలని సి.ఎస్ శాంతి కుమారి సూచించారు.

## ఏపీ విప్ ఉమ్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 5: హృదయ సంబంధిత అనారోగ్యంతో గచ్చిబౌలిలోని కిమ్స్(ఐతిఎబ) దవాఖానలో చికిత్స పొందుతున్న ఆంధ్రప్రదేశ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లును మంగళవారం సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి (ఓఒం ఏజీణజీటతిబష్ట్ర ఖీవటటఎ) పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అదే దవాఖానలో చికిత్స పొందుతున్న సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం నసీంపేట గ్రామానికి చెందిన గుండపునేని హనుమంతరావును పరామర్శించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.




# స్మార్ట్ స్టార్టప్స్ స్వర్గధామంగా యువభారతం

కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఏఐ) లాంటి నవ్య టెక్నాలజీ ఆవిర్భావంతో భారతదేశం స్టార్టప్ కంపెనీలకు మాతృభుమిగా మారుతున్నది. అద్భుత ఆవిష్కరణలతో (ఇన్నొవేషన్స్) కూడిన కొత్తపుంతలు తొక్కుతున్న అనువర్తనాల వేదికగా స్టర్టప్ కంపెనీల నిర్వచనాలు దినదినం మారుతున్నాయి. కొన్ని అవాంతరాలు ఉన్నప్పటికీ ఔత్సాహిక వేత్తలను (ఎంటర్ప్రినర్స్) ఆశావహ వాతావరణం, ప్రభుత్వం నుంచి కావలసినంత ప్రోత్సాహం, ఊహకందని వినియోగదారుల మార్కెట్ లాంటి సానుకూల పరిస్థితులు ఆహ్వానిస్తున్నాయి. ఇటీవల భారత్‌లో స్టార్టప్స్ విప్లవ యుగం ప్రారంభమై అప్రతిహతంగా కొనసాగుతున్నది. అతి చిన్న 13 ఏండ్ల వయస్సులోనే 100 కోట్ల టర్నోవర్ కలిగిన 'పేపర్ ఎన్ పార్సల్స్' అనబడే స్టార్టప్‌ను ప్రారంభించిన తిలక్ మెహతా విజయవంతంగా ముందుకు సాగుతూ యువ భారతానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**ఎంటర్‌ప్రూనర్స్‌కు స్వర్గధామంగా భారతం:**

వ్యవస్థాపకులు లేదా ఔత్సాహిక వ్యాపారవేత్తలకు నేడు భారతం స్వర్గధామంగా నిలుస్తున్నది. యువభారతానికి అనంత అవకాశాలు వరంగా మారుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ఔత్సాహికులకు అనుకూలంగా ఉంటూ దేశీయ మార్కెట్ వేగంగా పుంజుకొంటున్నది. స్టార్టప్స్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వ వ్యవస్థలు సానుకూలంగా స్పందించడం, పలు ప్రోత్సాహకాలను ప్రకటిండంతో ఎంటర్‌ప్రూనరియల్ ఎకో సిస్టమ్ ఏర్పడుతున్నది. ఇలాంటి ఆదర్శ ఆశావహ వాతావరణంతో స్టార్టప్‌లకు సరైన వేదికగా భారత్ నిలుస్తున్నది. సవాళ్లను ఎదుర్కొంటున్న ఔత్సాహికులకు అనేక అవకాశాలు ఊతం ఇస్తున్నాయి. ప్రభుత్వ ఆర్థిక సహాయాలు, సానుకూల మార్కెటింగ్ సరళి పునాదులుగా నవ్య వ్యవస్థాపకులకు ఇండియా రెడ్ కార్పెట్ పరుస్తున్నది. మధ్యతరగతి వర్గం బలపడడం, డిజిటన్ టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కడం, కోట్ల వినియోగదారులు మార్కెట్‌లో తిరగడం, ప్రభుత్వ పథకాలు, నిధుల వితరణలు, సులభ నియమనిబంధనలు లాంటి పలు అంశాలు స్టార్టప్‌లకు వరాలుగా మారుతున్నాయి.

**ఏఐ, ఎంఎల్ అనుసంధాన స్టార్టప్స్:**

నవ్య భారత మార్కెట్‌లో ఏఐ రంగ ఆధారిత స్టార్టప్‌ల ఆవిర్భావంతో నూతన ఆవిష్కరణలు ఊపందుకోవడం కొనసాగుతున్నాయి. సాంప్రదాయ మెషన్ లెర్నింగ్ (ఎంఎల్) విధానాలకు దూరం జరుగుతున్న కంపెనీలు జిపిటీ లాంటి అత్యాధునిక లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్‌ను ఆలింగనం చేసుకుంటూ ఔత్సాహికవేత్తల స్టార్టప్‌లు ముందుకు సాగుతున్నాయి. ఏఐ సమ్మిళిత ఇంజనీరింగ్ టెక్నాలజీ ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి. ఏఐ టెక్నాలజీలు క్షణక్షణం మారుతూ నూతన ఆవిష్కరణలు, సమస్య పరిష్కార సామర్థ్యాలతో వినియోగదారులను వెర్రెక్కిస్తున్నాయి. నిన్నటి టెక్నాలజీ నేడే పాతబడుతున్నది. ఏఐతో పాటు నవ్య మెషిన్ లెర్నింగ్ టెక్నిక్స్ కలిసి నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలు, ఆపరేషన్స్ నియంత్రణలు, సమాధానాలను సులభంగా తీసుకోవడానికి సరళ మార్గాలను చూపుతున్నాయి. అందుబాటులో ఉన్న కనీస వనరులతో గరిష్ట కార్యదక్షతలను ప్రదర్శించడానికి మన స్టార్టప్‌లు తయారుగా ఉంటున్నాయి.

**స్టార్టప్ ఇండియా:**

డిజిటల్ యుగం నేడు ఏఐ విప్లవంతో అనంత అవకాశాల ద్వారాలను తెరుస్తున్నాయి. సరైన నైపుణ్య యువత, అధిక ప్రారంభ పెట్టుబడులు, నైతిక ప్రవర్తనలు లాంటి సవాళ్ల నడుమ నిత్యం నైపుణ్యాలను పెంచుకుంటూ (అప్‌స్కిల్లింగ్) అప్‌డేటెడ్ టెక్నాలజీని పట్టుకొని ప్రయాణించడానికి ఔత్సాహిక వేత్తలు ధైర్యంచేస్తున్నారు. ఇతర కంపెనీల సహకారం, భాగస్వామ్యాలతో సవాళ్లను అధిగమిస్తూ సుస్థిరాభివృద్ధి దిశగా ఎంటర్‌ప్రూనర్స్ కదలాలి. మార్కెట్‌లో ఉన్న కంపెనీలు, ఇతర స్టార్టప్స్‌తో పోటీ ఉండడంతో ప్రతి స్టార్టప్ తమదైన నవ్య ప్రత్యేకతలు, పారిశ్రామిక/అకడమిక్ రంగాలతో సమన్వయం, రిస్క్ తీసుకునే ధైర్యంతో ముందుకు సాగితేనే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు మార్కెట్‌ను ఆకర్షించగలరని తెలుసుకోవాలి. పీపుల్, ప్రాసెస్, ప్రాడక్ట్, ప్రమోషన్ అనే నాలుగు పిల్లర్స్ బలంతో స్టార్టప్‌లు నెలకొల్పడానికి కృషి జరగాలి. 16 జనవరి 2016న భారత ప్రభుత్వం 10,000 కోట్ల నిధులతో "స్టార్టప్ ఇండియా" అనే పథకాన్ని ప్రారంభించి స్టార్టప్ కంపెనీలకు అవసరమైన గొడుగులు పడుతున్నది. మన దేశంలో ఇన్నొవేషన్, వ్యవస్థాపకత కోసం బలమైన వాతావరణాన్ని నెలకొల్పుతున్నది.

ఎంటర్‌ప్రూనర్స్‌ను ప్రోత్సహించడం, ఉద్యోగాలను యాచించకుండా ఉద్యోగాలను సృష్టించడం అనే సూత్రాల మీద స్టార్టప్‌లు నిలబడాలని కోరుకుందాం.



– డా|| బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# ధాన్యం బస్తాల కింద చితికిన ఏడుగురు జీవితాలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 5:కర్ణాటకలో విషాదం వెలుగు చూసింది. బ్రతుకు దెరువుకు బీహార్ నుండి కర్ణాటకకు వలస వచ్చిన ఏడుగురు కార్మికులు మృత్యువాత పడ్డారు. వివరాల లోకి వెళ్తే.. కర్ణాటక లోని విజయపుర లోని రాజ్‌గురు ఇండస్ట్రీస్ లోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో విషాదం వెలుగు చూసింది. గత రాత్రి గోదాములో స్టోరేజీ యూనిట్ కూలిపోయింది. దీనితో ఆ సమయంలో కార్మికులు కార్యకలాపాల్లో నిమగ్నమై ఉండగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 10 మందికి పైగా కార్మికులు మొక్క జొన్న బస్తాల కింద చిక్కుకున్నారు.

ఈ నేపథ్యంలో బస్తాల కింద చిక్కుకున్న కార్మికులలో ముగ్గురిని రక్షించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కాగా 7 మంది కార్మికులు చనిపోయారు. కాగా వారిలో 6 మంది మృత దేహాలను బస్తాల కింద నుండి అతి కష్టం పైన బయటకు తీశారు. మృతులు రాజేష్ ముఖియా (25), రాంబ్రీజ్ ముఖియా (29), శంభు ముఖియా (26), లుఖో జాదవ్ (45), రామ్ బాలక్ (52)గా గుర్తించారు. మరొకరి మృతదేహాన్ని గుర్తించాల్సి ఉంది

# 66 భారతీయ విమానాశ్రయాలు 100% గ్రీన్ ఎనర్జీతో పనిచేస్తున్నాయి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:పౌర విమానయాన మంత్రిత్వ శాఖ భారతీయ విమానాశ్రయాల యొక్క కార్బన్ అకౌంటింగ్ మరియు రిపోర్టింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను ప్రామాణీకరించడం ద్వారా దేశంలోని విమానాశ్రయాలలో కార్బన్ న్యూట్రాలిటీ మరియు నికర సున్నా కార్బన్ ఉద్గారాన్ని సాధించడం కోసం కృషి చేయడం కోసం చొరవలను చేపట్టింది. ఈ ప్రయోజనం కోసం, షెడ్యూల్డ్ కార్యకలాపాలతో ఉన్న విమానాశ్రయ ఆపరేటర్లు తమ సంబంధిత విమానాశ్రయాలలో కార్బన్ ఉద్గారాలను మ్యాప్ చేయాలని మరియు దశలవారీగా కార్బన్ న్యూట్రాలిటీ ఉ నికర సున్నా ఉద్గారానికి కృషి చేయాలని సూచించారు. ఓనీఅంరాబోయే గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌ల డెవలపర్‌లు మరియు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు కార్బన్ న్యూట్రాలిటీ ఉ నికర జీరోను సాధించడానికి కృషి చేయాలని సూచించింది, ఇందులో గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడం కూడా ఉంది.

పైన పేర్కొన్న భారత ప్రభుత్వ ప్రయత్నాలతో, ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ మరియు బెంగళూరు వంటి విమానాశ్రయాలు లెవల్ 4+ మరియు ఉన్నత విమానాశ్రయాల అంతర్జాతీయ మండలి అక్రిడిటేషన్‌ను సాధించాయి మరియు కార్బన్ న్యూట్రల్‌గా మారాయి. అదనంగా, 66 భారతీయ విమానాశ్రయాలు 100% గ్రీన్ ఎనర్జీతో పనిచేస్తున్నాయి.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖలోని సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# 531 డి ఫార్మసీ సీట్లు భర్తీ..

అమరావతి, డిసెంబర్ 5:పాలిటెక్నిక్ కళాశాలల్లో డిఫార్మసీ (పాలిటెక్నిక్) కోర్సుకు సంబంధించిన ప్రవేశాల కౌన్సిలింగ్ షెడ్యూలు ముగిసింది.

(మంగళవారం) నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. ఏపీలో మొత్తం 48 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 3044 సీట్లు ఉండగా, 531 సీట్లు భర్తీ చేసామని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇంటర్మీడియట్ అర్హతతో పాలిటెక్నిక్ కళాశాలల్లో రెండు సంవత్సరాల డిప్లమో ఇన్ ఫార్మసీ అడ్మిషన్ల కోసం నిర్దేశించగా, సీట్ల కేటాయింపు వివరాలను సోమవారం విడుదల చేసారు.

9 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో 506 సీట్లు ఉండగా 223 మంది అడ్మిషన్లు పొందారు. 39 ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో 2538 సీట్లు ఉండగా 308 సీట్లు భర్తీ అయ్యాయి. ఈ ప్రవేశాల ప్రక్రియ కోసం మొత్తం అర్హత పొందిన అభ్యర్థుల సంఖ్య 762కాగా, నమోదైన అభ్యర్థుల సంఖ్య 547గా ఉంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హాజరైన అభ్యర్థులు 540 మంది కాగా, ఆప్షన్లను ఎంపిక చేసుకున్న వారు 531 మంది ఉన్నారు. అయా కళాశాలల్లో సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల ఐదవ తేదీ నుండి ఏడవ తేదీ లోపు వ్యక్తిగతంగా రిపోర్టు చేయవలసి ఉంటుంది. అయితే తరగతులు నేటి నుంచే ప్రారంభం కానున్నాయని, విద్యార్థులు వేగంగా వ్యక్తిగత రిపోర్టింగ్‌ను పూర్తి చేయాలని ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి వివరించారు.

# రాజ్యసభ మాజీ సభ్యులకు సభలో నివాళులర్పించిన ఉపాధ్యక్షుడు మరియు రాజ్యసభ ఛైర్మన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:భారత ఉపరాష్ట్రపతి మరియు రాజ్యసభ ఛైర్మన్ శ్రీ జగదీప్ ధన్‌కర్ ఈరోజు సభలో రాజ్యసభ మాజీ సభ్యుల మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాజ్యసభ 262వ సెషన్ (శీతాకాల సమావేశాలు) ప్రారంభంలో, ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం. ఎస్. స్వామినాథన్, డాక్టర్ ఎం. ఎస్. గిల్, శ్రీ లలితభాయ్ మెహతా, శ్రీమతి బసంతి శర్మ, శ్రీ డి.బి. చంద్రే గౌడలకు నివాళులర్పించారు.

1960లలో భారతదేశంలో వ్యవసాయ పునరుజ్జీవనానికి గట్టి పునాది వేసినందుకు 'హరిత విప్లవ పితామహుడు' ప్రొ. స్వామినాథన్‌ను ప్రశంసిస్తూ, వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధిలో లింగ పరిగణనలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ఉపరాష్ట్రపతి ఆయన చేసిన కృషిని గుర్తించారు. "అతని రచనలు భారతదేశం కరువు పీడిత, ఆహారాన్ని దిగుమతి చేసుకునే దేశం నుండి ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిగా ప్రకటించబడటానికి సహాయపడింది" అని ఆయన అన్నారు.

డాక్టర్ ఎం.ఎస్. గిల్ ఒక "అత్యుత్తమ నిర్వాహకుడు"గా, డాక్టర్ గిల్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్న సమయంలో భారత ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లను విజయవంతంగా ప్రవేశపెట్టారని వైస్ ప్రెసిడెంట్ గుర్తు చేసుకున్నారు. "డాక్టర్ ఓ. వా. గిల్ మరణంతో, దేశం సమర్థుడైన నిర్వాహకుడిని, నిష్ణాతుడైన రచయిత మరియు ప్రముఖ పార్లమెంటేరియన్‌ను కోల్పోయింది" అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ లలితభాయ్ మెహతాకు నివాళులు అర్పిస్తూ, ఉపరాష్ట్రపతి విశిష్ట విద్యావేత్తగా, అంకితభావంతో కూడిన సామాజిక సేవకునిగా మరియు నిష్ణాతుడైన పార్లమెంటేరియన్‌గా ఆయన పాత్రను హైలైట్ చేశారు. విద్య మరియు ప్రజా సేవా రంగాలపై శ్రీ మెహతా యొక్క ప్రభావాన్ని ఆయన అంగీకరించారు.

శ్రీమతి బసంతి శర్మను స్మరించుకుంటూ, ఉపరాష్ట్రపతి భారతదేశంలోని ఈశాన్య ప్రాంత అభివృద్ధికి ఆమె ఒక క్రూసేడర్ అని కొనియాడారు, మహిళల అభ్యున్నతి మరియు పిల్లల హక్కుల కోసం ఆమె తిరుగులేని న్యాయవాదిని గుర్తిస్తున్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ డి.బి.చంద్రేగౌడ వారసత్వాన్ని కూడా కొనియాడారు, ఆయనను ప్రవీణుడైన నిర్వాహకుడు మరియు విశిష్ట పార్లమెంటేరియన్‌గా అభివర్ణించారు.

గౌరవనీయులైన సభ్యులారా, నేను శ్రీ లలితభాయ్ మెహతా (శ్రీ లలితభాయి మెహతా), శ్రీమతి బసంతి శర్మ (శ్రీమతి బసంతీ సరమ), ప్రొ.ఎమ్. ఎమ్. ఎస్. స్వామినాథన్), డాక్టర్. ఓ. వా. గిల్ (డా. ఎమ్.ఎస్. గిల్) మరియు శ్రీ డి. బి. చంద్రే గౌడ (శ్రీ డి. బి. చంద్ర గౌడ్), ఈ సభ మాజీ సభ్యులు.

శ్రీ లలితభాయ్ మెహతా జూలై 8, 2023న కన్నుమూశారు. ఆయన గుజరాత్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ 1999 నుండి 2005 వరకు ఈ ఆగస్ట్ హౌస్ సభ్యునిగా పనిచేశారు. 30 జూలై, 1937న గుజరాత్‌లోని వంకనేర్‌లో జన్మించిన శ్రీ మెహతా, వంకనేర్‌లోని ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా వివిధ హోదాల్లో సమాజానికి తన అమూల్యమైన సేవను అందించారు; వంకనేర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మరియు రాజ్‌కోట్ నాగరిక్ సహకారి బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా. సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధికి కూడా ఆయన ఎంతో కట్టుబడి ఉన్నారు. శ్రీ లలితభాయ్ మెహతా మరణంతో, దేశం ఒక ప్రముఖ విద్యావేత్తను, అంకితభావంతో కూడిన సామాజిక కార్యకర్తను మరియు సమర్థుడైన పార్లమెంటేరియన్‌ను కోల్పోయింది.

శ్రీమతి బసంతి శర్మ, నార్త్ ఈస్ట్ నుండి మహిళా సాధికారత కోసం ఒక ప్రముఖ వాయిస్, సెప్టెంబర్ 8, 2023న కన్నుమూశారు. ఆమె వరుసగా రెండు పర్యాయాలు అస్సాం రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ఆగస్టు హౌస్ సభ్యురాలిగా పనిచేసింది 1991 నుండి 2002 వరకు. 1944 మార్చి 1న అస్సాం లోని టిన్సుకియా జిల్లాలో జన్మించిన శ్రీమతి బసంతి శర్మ మహిళలకు విద్యను అందించడంలో ఆసక్తిని కనబరిచారు మరియు బాలకార్మిక నిర్మూలన కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు. ఈ పవిత్రమైన గదిలో ఆమె ఉన్న సమయంలో, ఆమె భారతదేశంలోని ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి క్రూసేడర్‌గా పోరాడింది. శ్రీమతి బసంతి శర్మ మరణంతో, మనం మహిళా అభ్యున్నతికి పాటుపడే ఒక బలమైన న్యాయవాదిని, బాలల హక్కుల కోసం పోరాడిన వ్యక్తిని మరియు ఒక మోడల్ పార్లమెంటేరియన్‌ను కోల్పోయాము.

దేశంలో 'హరిత విప్లవ పితామహుడు' అయిన ప్రొ. ఎం. ఎస్. స్వామినాథన్ (ప్రొఫెసర్ ఎమ్. ఎస్. స్వామినాథన్), 2023 సెప్టెంబర్ 28న కన్నుమూశారు. ఆయన ఈ సభలో ఏప్రిల్, 207 ఏప్రిల్ వరకు నామినేటెడ్ సభ్యునిగా పనిచేశారు. 2013. ఆగస్ట 7, 1925లో తమిళనాడులోని కుంభకోణంలో జన్మించిన ప్రొ. స్వామినాథన్, విద్య ద్వారా మొక్కల జన్యు శాస్త్రవేత్త, 1960లలో భారతదేశంలో వ్యవసాయ పునరుజ్జీవనానికి గట్టి పునాది వేశారు. అతను సుస్థిర వ్యవసాయం, వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధిలో ప్రధాన స్రవంతి లింగ పరిగణనలపై తన నిశ్చయాత్మక వైఖరికి ప్రపంచ ఖ్యాతిని పొందాడు. సమర్థుడైన నిర్వాహకుడిగా, ప్రొ. స్వామినాథన్ దేశ విదేశాలలో అనేక అభివృద్ధి సంస్థలకు నాయకత్వం వహించారు.

1971లో ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిగా ప్రకటించబడిన కరువు పీడిత ఆహారాన్ని దిగుమతి చేసుకునే దేశం నుండి భారతదేశం ఎదగడానికి అతని అపారమైన కృషి దోహదపడింది. 1987లో మొదటి ప్రపంచ ఆహార బహుమతి ద్వారా అతని ప్రాథమిక రచనలు గుర్తించబడ్డాయి; 1966లో పద్మశ్రీ, 1971లో రామన్ మెగసెసే అవార్డు, 1972లో పద్మభూషణ్, 1989లో పద్మవిభూషణ్ ఇతర అవార్డులను అందుకున్నారు. ప్రొఫెసర్ ఎమ్.ఎస్. స్వామినాథన్ మరణంతో దేశం ఒక నిజమైన దార్శనికుడిని, వ్యవసాయ శాస్త్రవేత్తను, సమర్థుడైన పార్లమెంటేరియన్‌ను కోల్పోయింది.

గిల్ (డా. ఎమ్.ఎస్. గిల్), పంజాబ్ బ్యూరోక్రసీ మరియు రాజకీయాలలో ఒక విశిష్ట వ్యక్తి, అక్టోబర్ 15, 2023న కన్నుమూశారు. అతను పంజాబ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ వరుసగా రెండు పర్యాయాలు ఈ సభలో సభ్యునిగా పనిచేశాడు. 2004 నుండి 2016 వరకుజూన్ 14, 1936న పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన డాక్టర్ గిల్ 1958లో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో చేరారు మరియు యూనియన్ మరియు పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాల క్రింద వివిధ హోదాల్లో పనిచేశారు. డాక్టర్ గిల్, అత్యుత్తమ నిర్వాహకుడు, 1996 నుండి 2001 వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కూడా పనిచేశారు మరియు అతని పదవీకాలంలోనే భారత ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు విజయవంతంగా ప్రవేశపెట్టబడ్డాయి. అతను యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖలను కలిగి ఉన్న కేంద్ర మంత్రి మండలిలో మంత్రిగా కూడా పనిచేశాడు; మరియు, గణాంకాలు మరియు ప్రోగ్రామ్ అమలు. డాక్టర్ గిల్ 2000 సంవత్సరంలో ప్రదానం చేసిన ప్రతిష్టాత్మక పద్మవిభూషణ్‌తో సహా అనేక అవార్డులను అందుకున్నారు.

డా. ఎం. ఎస్. గిల్ మరణంతో దేశం సమర్థుడైన పరిపాలకుడిని, నిష్ణాతుడైన రచయితను, ప్రముఖ పార్లమెంటేరియన్‌ను కోల్పోయింది.

శ్రీ డి. బి. చంద్రే గౌడ (శ్రీ డి. బి. చంద్రే గౌడ) నవంబర్ 7, 2023న కన్నుమూశారు. ఆయన కర్ణాటక రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ విశిష్ట సభలో సభ్యునిగా, డిసెంబర్, 19, 19, 19 డిసెంబర్ నుండి డిసెంబర్ 1999 వరకు పనిచేశారు.

కర్ణాటకలోని చిక్కమగళూరు జిల్లాలో 1936 ఆగస్ట 26న జన్మించిన శ్రీ చంద్రేగౌడ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితం. వృత్తిరీత్యా న్యాయవాది, అతను 1971-1984 వరకు మూడు పర్యాయాలు లోక్‌సభ సభ్యుడిగా, శాసన సభ సభ్యుడు (మూడు పర్యాయాలు) మరియు కర్ణాటక శాసన మండలి సభ్యునిగా ఉన్న ఒక ప్రముఖ రాజకీయ జీవితాన్ని కలిగి ఉన్నాడు. అతను 1979 నుండి 1980 వరకు కర్ణాటక ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా కూడా ఉన్నారు.

# ఏడాది క్రితం వరకు మేమే ప్రత్యామ్నాయం..

## తెలంగాణలో వైఫల్యంపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: తెలంగాణ రాష్ట్రంలో ఏడాది క్రితం వరకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ)యే ప్రత్యామ్నాయం అన్నభావన ప్రజల్లో ఉందని, కానీ ప్రజల్లో ఆ నమ్మకాన్ని కొనసాగించలేకపోవడం వల్లనే ఆశించిన ఫలితాలు సాధించలేకపోయామని ఆ పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. సోమవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ఓటమి బాధగా ఉన్నా కేసీఆర్ శకం ముగియడం సగం సంతోషాన్ని కల్గిస్తోందని వ్యాఖ్యానించారు.

ఈ పరాజయం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పతనానికి ప్రారంభం అని అరవింద్ తెలిపారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ పగ్గాలు చేపట్టిన తర్వాత కొన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్లు కూడా కోల్పోయిందని, ఆ స్థితి నుంచి పార్టీని అధికారంలోకి తేవడంలో పోరాటపటిమ ప్రదర్శించిన రేవంత్‌కు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అరవింద్ అన్నారు. ఇక నుంచి తెలంగాణలో హుందాతనంతో కూడిన రాజకీయాలు ఉంటాయని ఆశిస్తున్నానని అన్నారు.

అలాగే వ్యక్తిగత దూషణ, ఇళ్లపైకి రాళ్లతో దాడులు వంటి సంస్కృతికి ఫుల్ స్టాప్ పడుతుందని భావిస్తున్నానని ఆయన తెలిపారు.

నేతలు ఉపయోగించే భాష కూడా మారుతుందని భావిస్తున్నట్టు చెప్పారు. బీజేపీ ఓటమికి కారణాలను విశ్లేషిస్తూ.. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అంటూ చేసిన ఆరోపణలను ప్రజలు నిజమేనని భావించారని, ఆ క్రమంలో కేసీఆర్‌ను ఓడించడానికి కాంగ్రెస్ వైపు మొగ్గచూపారని తెలిపారు.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు సైతం ఈ పరిస్థితికి దోహదం చేసిందని అభిప్రాయపడ్డారు. ఏదేమైనా తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ – బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విచ్చలవిడిగా డబ్బులు పంచి కొన్ని స్థానాల్లో గెలుపొందిందని ఆరోపించారు.

తన పొరుగున ఉన్న బాల్కొండలో ఒక్క రోజులో రూ. 34 కోట్లు పంచారని ఆరోపించారు.

దేశ చరిత్రలోనే అత్యంత ఖరీదైన అసెంబ్లీ ఎన్నికలుగా రికార్డుకెక్కుతాయని అన్నారు. తాను కోరుట్లలో డబ్బు పంచకుండా ఎన్నికల్లో పోటీ చేసి ఒక ప్రయోగం చేశానని, ఆ ప్రయత్నంలో ఓడిపోయినా సరే.. అన్ని ఓట్లు ఇవ్వడం అంటే కోరుట్ల ప్రజల విజయంగానే భావిస్తున్నానని అన్నారు.

త్వరలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు జారుకుంటారని, ప్రజల్లో ఆ పార్టీపై అభిమానం పోయిందని తెలిపారు.

మనిషికి సహజ మరణం ఉన్నట్టే ఆ పార్టీ పతనమైపోతుందని అరవింద్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రతిపక్ష నేతగా కూడా రావొద్దని తాను కోరుకుంటున్నానని చెప్పారు.

# అధ్యక్ష పదవి నుంచి వైదొలగండి

## – సీఎం శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరిన పార్టీ అధిష్టానం

భువనేశ్వర్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తప్పక గెలుస్తామనుకున్న మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నది. సీఎం శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, అధికార మార్పు తప్పదని ఆ పార్టీ తొలి నుంచి చెబుతూ వచ్చింది. తిరుగులేని మెజార్టీతో తాము ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోనున్నామని స్పష్టం చేసింది. ఎన్నికలు ముగిశాయి.. ఫలితాలు వచ్చాయి. తీరా చూస్తే బీజేపీకి వచ్చిన సీట్లలో సగం కూడా హస్తం పార్టీకి రాకపోవడంతో ఆశలు అడియాశలయ్యాయి. దీంతో ఈసారి మనదే అధికారమని, బీజేపీ సర్కార్‌పై జనాల్లో తీవ్ర అసంతృప్తి ఉందని నమ్మిస్తూ వస్తున్న మధ్యప్రదేశ్ పీసీసీ చీఫ్, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఆయన వల్లే పార్టీకి కోలుకోలేనివిధంగా దెబ్బ తగిలిందని నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష పదవి నుంచి దిగిపోవాలని పార్టీ అధిష్ఠానం ఆయనను కోరినట్లు వార్తలు వస్తున్నాయి. సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌పై ప్రజా వ్యతిరేకతకుతోడు తమ ప్రభుత్వాన్ని కూలదోశారనే సానుభూతి తోడవుతుందనే నమ్మకంతో ప్రచారం కూడా సరిగా నిర్వహించలేదని పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ నిర్వహించినన్ని సభలు కూడా ఏర్పాటు చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలను కలుపుకుపోకుండా కమల్‌నాథ్ ఏకపక్షంగా వ్యవహరించారని, దీంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా చూడటంలో విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. బీజేపీ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపలేకపోయారని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కూడా చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆయన కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ఓటమి చవిచూడాల్సి వచ్చిందని చెబుతున్నారు. ఇక గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో పార్టీ పగ్గాలు కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్ వద్దే ఉన్నాయని.. వారిద్దరు 70 ఏండ్ల వయస్సు దాటిపోయారని, ఇప్పటికైనా వారిని నాయకత్వ బాధ్యతల నుంచి తొలగించాలని పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో వలే యువ నాయకుడిని పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని అప్పుడే పార్టీకి పూర్వవైభవం వస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం కమల్‌నాథ్‌ను పీసీసీ అధ్యక్ష పదవి నుంచి దిగిపోవాలని కోరినట్లు ప్రచారం జరుగుతున్నది. ఈనేపథ్యంలో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను కమల్‌నాథ్ కలువనున్నారని తెలుస్తున్నది. ఇండియా కూటమి సమావేశం సందర్భంగా ఖర్గేతో ఆయన సమావేశమవుతారని వార్తలు వస్తున్నాయి. ఈ నెల 3న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలోని 230 స్థానాల్లో పోటీచేసిన కాంగ్రెస్ 66 చోట్ల మాత్రమే గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో అధికారం వస్తుందని అనుకున్నచోట మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది.

# ఝరియా బొగ్గు క్షేత్రం ఉపరితల అగ్నిమాపక ప్రాంతం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:ఝరియా మాస్టర్ ప్లాన్‌ను 12 ఆగస్టు 2009న ప్రభుత్వం ఆమోదించింది. అగ్నిప్రమాదం మరియు క్షీణత ప్రభావిత ప్రాంతాలలో నివసించే ప్రజల అగ్ని మరియు పునరావాసాన్ని ఎదుర్కోవటానికి భారతదేశం. తవ్వకం ద్వారా మంటలను తవ్వే పద్ధతిని బీసీసీఎల్ అవలంబించింది.

తవ్వకాల ద్వారా మంటలను ఆర్పివేస్తున్నారు. ఈ ప్రక్రియ యొక్క విజయాన్ని పర్యవేక్షించడానికి, BCCL క్రమానుగతంగా ఉపరితల అగ్నిని వివరించడానికి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (NRSC), హైదరాబాద్ ద్వారా సర్వే నిర్వహిస్తోంది. 2020-21 సర్వే నివేదిక ప్రకారం, 2017-18 సంవత్సరంలో 34 ప్రదేశాలలో విస్తరించి ఉన్న 3.26 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గతంలో సర్వే చేసిన ప్రాంతం నుండి 27 ప్రదేశాలలో ఉపరితల అగ్నిమాపక ప్రాంతం 1.80 చ.కి.మీకి తగ్గించబడింది.

ఈ 27 ప్రదేశాలలో, 16 ప్రదేశాలలో అగ్నిమాపక ప్రాజెక్టులు తవ్వకం ద్వారా మరియు బ్యాలెన్స్ లొకేషన్‌లను బ్లాంకెటింగ్ ద్వారా డీల్ చేస్తున్నారు.ప్రస్తుతం, నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీకి బాధ్యత అప్పగించే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు.

# మిగ్‌జాం తుఫాను ప్రభావంతో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

ఖమ్మం డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )ల; : మిగ్‌జాం తుఫాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. సత్తుపల్లిలో కురుస్తున్న వర్షానికి జేవీఆం ఓసీలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. భద్రాచాలం, అశ్వారావుపేట, నేలకొండపల్లి, ఇల్లందు, అన్నపురెడ్డిపల్లి, కల్లూరు, ఆళ్లపల్లి, సత్తుపల్లి, దమ్మపేట, కూసుమంచి, కారేపల్లి మండలాలతోపాటు పాల్వంచ, తిరుమలాయపాలెంలో జోరుగా వర్షం కురుస్తున్నది. మిగ్‌జాం తుఫాను కోస్తాంధ్ర తీరానికి సమాంతరంగానే కదులుతున్నదని వాతావరణ శాఖ తెలిపింది. తుఫానులో కొంతభాగం సముద్రంలో, మరికొంతభాగం భూమిపై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించి ంది. తీరానికి అత్యంత దగ్గరగా తీవ్ర తుఫాను కదులుతున్నదని, తుఫాను కేంద్రంలోని మేఘాలు భూభాగంపై ఉన్నట్లు పేర్కొంది. గడిచిన 6 గంటలుగా గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా తీవ్ర తుఫాను కదులుతున్నదని చెప్పింది. కావలి తీరానికి 40 కిలోమీటర్లు, బాపట్లకు 80 కిలోమీటర్ల దూరంలో తీవ్రతుఫాను కేంద్రీకృతమై ఉన్నదని తెలిపింది. ప్రస్తుతం తీరప్రాంతంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని ప్రకటించింది.

HRK
వచన పద్యాలు
అబద్ధం
ఆవిష్కరణ సభ
బండ్ల మాధవరావు
పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు
కవిత్వ ప్రేమికులు
సీతారాం
ప్రసేన్
శ్రీరాం
మారుతీ పౌరోహితం
పాల్గొని ప్రసంగించే ఈ సభను
యువకవి అనిల్ డ్యానీ నిర్వహిస్తారు
కవి మిత్రుల్ని సాదరంగా
ఆహ్వానిస్తున్నాం !




ది.10.12.2023 ఆదివారం సా|| 6.00 గంటలకు
బాలోత్సవ్ భవన్, రెండవ అంతస్తులో
రాఘవయ్య పార్క్ వద్ద, విజయవాడ.

సాహితీమిత్రులు
Regd. No. 48/2012/IV విజయవాడ.
విజయవాడ పక్షాన
విశ్వేశ్వరరావు
9490634849

# మహారాష్ట్రలోని సింధుదుర్గ్‌లో నేవీ డే 2023 వేడుకలకు సంబంధించిన కార్యక్రమానికి ప్రధాన మంత్రి హాజరు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:సింధుదుర్గ్‌లో జరిగిన 'నేవీ డే 2023' వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరయ్యారు. సింధుదుర్గ్‌లోని తార్కర్లీ బీచ్ నుండి భారత నావికాదళానికి చెందిన ఓడలు, జలాంతర్గాములు, విమానాలు మరియు ప్రత్యేక బలగాల 'ఆపరేషనల్ డెమోన్‌స్ట్రేషన్'లను కూడా ఆయన వీక్షించారు. శ్రీ మోదీ గార్డ్ ఆఫ్ హానర్ ను పరిశీలించారు.

ఈ సభలో ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, డిసెంబర్ 4వ తేదీ చారిత్రాత్మకమైన రోజు అని, మాల్వాన్ తీరంలోని సింధుదుర్గ్‌లోని అద్భుతమైన కోట వెంబడి, తార్‌కర్లీ, వీర్ శివాజీ మహారాజ్ వైభవాన్ని మరియు రాజ్‌కోట్ కోటలో ఆయన అద్భుతమైన విగ్రహాన్ని గర్జనలతో పాటు ఆవిష్కరించడం జరిగింది. భారత నౌకాదళం భారతదేశంలోని ప్రతి పౌరునిలో అభిరుచి మరియు ఉత్సాహంతో నింపింది. నేవీ డే సందర్భంగా శ్రీ మోదీ శుభాకాంక్షలు తెలియజేసారు మరియు దేశం కోసం ప్రాణాలర్పించిన ధైర్యవంతుల ముందు ప్రణామం చేశారు.

విజయవంతమైన సింధుదుర్గ్ నుండి నేవీ డే జరుపుకోవడం నిజంగా అపూర్వమైన గర్వకారణమని ప్రధాని మోదీ అన్నారు. "సింధుదుర్గ్ కోట భారతదేశంలోని ప్రతి పౌరునిలో గర్వించదగిన అనుభూతిని కలిగిస్తుంది", ఏ దేశానికైనా నౌకాదళ సామర్థ్యాల యొక్క ప్రాముఖ్యతను గుర్తించడంలో శివాజీ మహారాజ్ యొక్క దూరదృష్టిని నొక్కిచెప్పినప్పుడు ప్రధాన మంత్రి అన్నారు. సముద్రాలపై నియంత్రణ ఉన్న వారిదే అంతిమ అధికారం అని శివాజీ మహారాజ్ చేసిన ప్రశంసలను పునరుద్ఘాటించిన ప్రధాన మంత్రి, తాను శక్తివంతమైన నౌకాదళాన్ని రూపొందించినట్లు చెప్పారు. అతను కన్హోజీ ఆంగ్రే, మాయాజీ నాయక్ భట్కర్ మరియు హిరోజీ ఇందుల్కర్ వంటి యోధుల ముందు కూడా వంగి, వారు నేటికీ స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు

ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాల స్ఫూర్తితో నేటి భారతదేశం బానిస మనస్తత్వాన్ని విడిచిపెట్టి ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. నావికాదళ అధికారులు ధరించే ఎపాలెట్‌లు ఇప్పుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వం మరియు వారసత్వాన్ని హైలైట్ చేస్తాయని, కొత్త ఎపాలెట్లు నావికా జెండాను పోలి ఉంటాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది నౌకాదళ ఎన్సైన్‌ను ఆవిష్కరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. ఒకరి వారసత్వం పట్ల గర్వించదగ్గ భావనతో, భారతీయ నావికాదళం ఇప్పుడు భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా తన ర్యాంకులకు పేరు పెట్టబోతున్నట్లు ప్రధాన మంత్రి ప్రకటించారు. సాయుధ దళాలలో నారీ శక్తిని బలోపేతం చేయాలని కూడా ఆయన ఉద్ఘాటించారు. నౌకాదళ నౌకలో భారతదేశపు మొట్టమొదటి మహిళా కమాండింగ్ అధికారిని నియమించినందుకు శ్రీ మోదీ భారత నావికాదళాన్ని అభినందించారు.

140 కోట్ల మంది భారతీయుల విశ్వాసమే అతిపెద్ద బలమని, భారతదేశం బృహత్తర లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు పూర్తి సంకల్పంతో కృషి చేస్తోందని ప్రధాని అన్నారు. విభిన్న రాష్ట్రాల ప్రజలు 'దేశం ముందు' అనే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నందున తీర్మానాలు, భావోద్వేగాలు మరియు ఆకాంక్షల ఐక్యత యొక్క సానుకూల ఫలితాల సంగ్రహావలోకనం కనిపిస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. "ఈ రోజు, దేశం చరిత్ర నుండి ప్రేరణ పొందింది మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడంలో బిజీగా ఉంది. ప్రతికూల రాజకీయాలను పారద్రోలడం ద్వారా ప్రతి రంగంలో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞ మనల్ని అభివృద్ధి చెందిన భారతదేశం వైపు తీసుకెళ్తుంది" అన్నారాయన.

భారతదేశ విస్తృత చరిత్రను ప్రతిబింబిస్తూ, ఇది కేవలం బానిసత్వం, ఓటములు మరియు నిరాశలకు సంబంధించినది కాదని, భారతదేశ విజయాలు, ధైర్యం, విజ్ఞానం మరియు సైన్స్, కళ మరియు సృజనాత్మక నైపుణ్యాలు మరియు భారతదేశం యొక్క సముద్ర సామర్థ్యాల యొక్క అద్భుతమైన అధ్యాయాలను కూడా కలిగి ఉందని ప్రధాని ఉద్ఘాటించారు. సాంకేతికత మరియు వనరులు ఏవీ పక్కన లేనప్పుడు నిర్మించిన సింధుదుర్గం వంటి కోటలను ఉదాహరణగా చూపడం ద్వారా భారతదేశ సామర్థ్యాలను ఎత్తిచూపారు. గుజరాత్‌లోని లోథాల్‌లో కనుగొనబడిన సింధు లోయ నాగరికత నౌకాశ్రయం యొక్క వారసత్వం మరియు సూరత్ ఓడరేవులో 80 కంటే ఎక్కువ నౌకలు డాకింగ్ చేయడం గురించి ఆయన ప్రస్తావించారు. చోళ సామ్రాజ్యం ద్వారా ఆగ్నేయాసియా దేశాలకు వాణిజ్యాన్ని విస్తరించడానికి భారతదేశం యొక్క సముద్ర బలాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు. మొదట విదేశీ శక్తుల దాడికి గురైంది భారతదేశ సముద్ర శక్తి అని విచారం వ్యక్తం చేసిన ప్రధాని, పడవలు మరియు ఓడల తయారీలో ప్రసిద్ధి చెందిన భారతదేశం సముద్రంపై నియంత్రణ కోల్పోయిందని, తద్వారా వ్యూహాత్మక-ఆర్థిక బలాన్ని కోల్పోయిందని అన్నారు. భారతదేశం అభివృద్ధి దిశగా పయనిస్తున్నందున, కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందాలని ప్రధాని ఉద్ఘాటించారు మరియు బ్లూ ఎకానమీకి ప్రభుత్వం యొక్క అపూర్వమైన ప్రోత్సాహాన్ని హైలైట్ చేశారు. 'సాగరమాల' కింద ఓడరేవుల నేతృత్వంలోని అభివృద్ధిని ఆయన ప్రస్తావించారు మరియు 'మారిటైమ్ విజన్' కింద భారతదేశం తన మహాసముద్రాల పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకునే దిశగా పయనిస్తున్నట్లు చెప్పారు. మర్చంట్ షిప్పింగ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కొత్త నిబంధనలను రూపొందించిందని, దీంతో గత 9 ఏళ్లలో భారతదేశంలో నావికుల సంఖ్య 140 శాతానికి పైగా పెరిగిందని ఆయన తెలియజేశారు.

వర్తమాన కాలం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, "ఇది భారతదేశ చరిత్ర యొక్క ఆ కాలం, ఇది కేవలం 5-10 సంవత్సరాల భవిష్యత్తును మాత్రమే కాకుండా రాబోయే శతాబ్దాల వరకు వ్రాయబోతున్నది" అని అన్నారు. గత 10 సంవత్సరాలలో, భారతదేశం 10వ స్థానం నుండి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి, వేగంగా 3వ స్థానానికి చేరుకుందని ఆయన తెలియజేశారు. "భారతదేశంలో 'విశ్వ మిత్ర (ప్రపంచ మిత్రుడు) యొక్క పెరుగుదలను ప్రపంచం చూస్తోంది", భారతదేశ మిడిల్ ఈస్ట్ యూరోపియన్ కారిడార్ వంటి చర్యలు కోల్పోయిన మసాలా మార్గాన్ని తిరిగి సృష్టిస్తాయని శ్రీ మోదీ అన్నారు. అతను మేడ్ ఇన్ ఇండియా యొక్క బలాన్ని కూడా స్పృశించాడు మరియు తేజస్, కిసాన్ డ్రోన్, UPI సిస్టమ్ మరియు చంద్రయాన్-3 ప్రస్తావనతో దానిని వివరించాడు. రవాణా విమానాలు, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ INS విక్రాంత్ ఉత్పత్తి త్వరలో ప్రారంభం కానుండడం ద్వారా కూడా రక్షణలో స్వావలంబన కనిపిస్తుంది.

మహారాష్ట్ర గవర్నర్ శ్రీ రమేష్ బైస్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్నాథ్ షిండే, కేంద్ర రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ నారాయణ్ రాణే, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు శ్రీ దేవేంద్ర ఈ కార్యక్రమంలో ఫడ్నవీస్ మరియు శ్రీ అజిత్ పవార్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జనరల్ అనిల్ చౌహాన్ మరియు చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్, అడ్మిరల్ ఆర్ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సంవత్సరం డిసెంబర్ 4న నేవీ డే జరుపుకుంటారు. సింధుదుర్గ్‌లోని 'నేవీ డే 2023' వేడుకలు ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క గొప్ప సముద్ర వారసత్వానికి నివాళులర్పిస్తాయి, దీని ముద్ర గత సంవత్సరం మొదటి స్వదేశీ విమాన వాహక నౌక INS విక్రాంత్‌ను ప్రారంభించినప్పుడు ఆమోదించబడిన కొత్త నావికా దళానికి ప్రేరణనిచ్చింది.

ప్రతి సంవత్సరం, నేవీ డే సందర్భంగా, భారత నావికాదళానికి చెందిన నౌకలు, జలాంతర్గాములు, విమానాలు మరియు ప్రత్యేక బలగాలచే 'కార్యాచరణ ప్రదర్శనలు' నిర్వహించడం ఆనవాయితీ. ఈ 'కార్యాచరణ ప్రదర్శనలు' భారతీయ నావికాదళం చేపట్టిన బహుళ-డొమైన్ కార్యకలాపాల యొక్క వివిధ కోణాలను చూసేందుకు ప్రజలను అనుమతిస్తాయి. ఇది పౌరులలో సముద్ర చైతన్యాన్ని తెలియజేస్తూ జాతీయ భద్రతకు నౌకాదళం యొక్క సహకారాన్ని హైలైట్ చేస్తుంది.

ప్రధాన మంత్రి చూసిన కార్యాచరణ ప్రదర్శనలలో కంబాట్ ఫ్రీ ఫాల్, హై స్పీడ్ రన్, జెమిని మరియు బీచ్ అసాల్ట్‌పై స్లిథరింగ్ ఆప్స్, SAR VERTREP మరియు SSM లాంచ్ డిల్, సీకింగ్ ఆప్స్, డంక్ డెమో మరియు సబ్‌మెరైన్ ట్రాన్సిట్, కమోవ్ ఆప్స్, న్యూట్రలైజింగ్ ఎనిమీ పోస్ట్, స్మాల్ టీమ్ ఇన్సర్షన్ - ఎక్స్‌ట్రాక్షన్ (STIE ఆప్స్), ఫ్లై పాస్ట్, నావల్ సెంట్రల్ బ్యాండ్ డిస్‌ప్లే, కంటిన్యూటీ డ్రిల్, హార్న్‌పైప్ డ్యాన్స్, లైట్ టాటూ డ్రమ్మర్స్ కాల్ మరియు సెరిమోనియల్ సన్‌సెట్ తర్వాత జాతీయ గీతం.

## శశికళ మద్రాసు హైకోర్టులో చుక్కెదురు

చెన్నై డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తమిళనాడు దివంతగ సీఎం జయలలిత స్నేహితురాలు వీకే శశికళ మద్రాసు హైకోర్టులో చుక్కెదురైంది. అన్నాడీఎంకే పార్టీకి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా తనను కొనసాగించాలని ఆమె పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. జస్టిస్ ఆర్ సుబ్రమణియన్, ఎన్. సెంథిల్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ ఆ కేసులో తీర్పును ఇచ్చింది.

2022లో శశికళ దాఖలు చేసిన మూడు అప్పీల్స్‌ను బెంచ్ తిరస్కరించింది. మాజీ సీఎం జయలలిత మృతి తర్వాత 2016, డిసెంబర్ 29వ తేదీన అన్నాడీఎంకే పార్టీ జనరల్ సెక్రటరీగా శశికళను నియమించారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ఆమెను తొలగించారు. అయితే ఆ పోస్టులో తననే ప్రకటించాలని ఆమె పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు కొట్టిపారేసింది.

## జమున ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్, విజయవంతమైన పరిహారం అటవీ నిర్మూలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:బొగ్గు మంత్రిత్వ శాఖ తన నిరంతర పునరుద్ధరణ మరియు అటవీ నిర్మూలన చొరవతో పర్యావరణ సారథ్యం వైపు ఒక మార్గదర్శక అడుగు వేసింది, బొగ్గు మైనింగ్ యొక్క పర్యావరణ పాదముద్రలను తగ్గించే లక్ష్యంతో ఉంది. సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (SECL) వద్ద జమున ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (OCP) విజయవంతం కావడం ద్వారా ఈ చొరవ చూపబడింది, ఇది 30 నవంబర్ 1973న మధ్యప్రదేశ్‌లోని అనుప్పూర్ జిల్లాలో కార్యకలాపాలను ప్రారంభించింది.

జమున OCP, దాని ప్రయోజనాన్ని నెరవేర్చింది, వనరుల క్షీణత కారణంగా జూన్ 2014లో మైనింగ్ కార్యకలాపాలను నిలిపివేసింది. దీని తరువాత, ఖచ్చితమైన ప్రణాళికతో గని మూసివేత ప్రారంభించబడింది. ఇటీవలి ఉపగ్రహ డేటా ప్రకారం, 88.07% క్వారీ ప్రాంతం విజయవంతంగా తిరిగి పొందబడింది, ఇది సుస్థిర బొగ్గు మైనింగ్ పద్ధతుల పట్ల మంత్రిత్వ శాఖ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

672 హెక్టార్ల విస్తీర్ణంలో తిరిగి స్వాధీనం చేసుకున్న భూమిలో గణనీయమైన భాగం అటవీ నిర్మూలనకు అంకితం చేయబడింది. ముఖ్యంగా, ఈ అటవీభూమిలో 131 హెక్టార్లు వ్యూహాత్మకంగా కీలకమైన భూగర్భ జలాల రీఛార్జ్ ప్రాంతంగా ఉపయోగపడతాయి, ఇది నీటి సంరక్షణ విస్తృత లక్ష్యానికి దోహదం చేస్తుంది.

అక్రెడిటెడ్ కాంపెన్సేటరీ ఫారెస్టేషన్ కార్యక్రమం కింద 579 హెక్టార్ల రీక్లెయిమ్డ్ భూమిని మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. ఈ ముందుకు చూసే విధానం, ఒకసారి బొగ్గు తవ్వకాల కోసం ఉపయోగించబడిన భూమిని పచ్చని స్వర్గధామంగా మార్చేలా చేస్తుంది, అది జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా పెద్ద పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది.

## జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పై సీబీఐకి ఫిర్యాదు

విశాఖపట్నం డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పై సీబీఐకి తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ ఫిర్యాదు చేశారు. మంగళవారం నాడు సీబీఐ అధికారులను కలిసి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా బీవీ రామ్ మాట్లాడుతూ... ఏపీలో వైసీపీ వ్యతిరేక ఓట్లు పెద్ద ఎత్తున తొలగిస్తూ సీఎం జగన్ పెద్ద స్కాం చేస్తున్నారని చెప్పారు. స్వతంత్ర భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని దౌర్భాగ్యపు పని జగన్ చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ అనైతికంగా గెలవాలని రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తానని తేల్చిచెప్పారు. జగన్ చేస్తున్న స్కాంలో జిల్లా ఎన్నికల అధికారులు, బీఎల్ఓలు, వలంటీర్లు భాగస్వామ్యులుగా ఉన్నారని అన్నారు. నయవంచకుడు జగన్ జైల్లోనే ఉండాలి తప్ప బయట తిరగకూడదని హెచ్చరించారు. గరుడ యాప్ పెట్టి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగిస్తుందని తెలిపారు.జగన్ దొడ్డిదారిన ముఖ్యమంత్రి అవ్వాలని చూస్తున్నారని ఎద్దేవ చేశారు. భారత రాజ్యంగాన్ని జగన్ భ్రష్టు పట్టించారని, జగన్ బర్త్ డే నాటికి జైలుకు వెళ్లడం ఖాయమని బీవీ రామ్ హెచ్చరించారు.

## ఇండియా కూటమి సమావేశం వాయిదా



న్యూఢిల్లీ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఇండియా కూటమి సమావేశం వాయిదా పడింది. ఈనెల 6వ తేదీ బుధవారం ఈ సమావేశం జరగాల్సి ఉండగా, కీలక నేతలు అందుబాటులో లేకపోవడం వల్ల సమావేశం వాయిదా పడినట్టు కూటమి వర్గాలు తెలిపాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై పోరాటానికి భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించాలని భావించారు. అయితే సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు కీలక నేతలు ముందస్తు షెడ్యూల్ కారణంగా హాజరుకావడం లేదు. దీంతో ఇండియా బ్లాక్ సమావేశాన్ని వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకున్నారు.ముందస్తు షెడ్యూల్ ప్రకారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఇండియా ఎలయెన్స్ పార్లమెంటరీ పార్టీ నేతల సమావేశం 6వ తేదీన జరపాలని నిర్ణయించారు. దీని తర్వాత డిసెంబర్‌లోనే అందరికీ ఆమోదయోగ్యమైన తేదీలో విపక్ష పార్టీల అధ్యక్షులు, ఇండియన్ అలయెన్స్ అధినేతల సమావేశం ఏర్పాటుకు నిర్ణయించారు.

సమాచారం లేదన్న ఎస్పీ, టీఎంసీ

కాగా, ఇండియా కూటమి సమావేశానికి తమ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ హాజరయ్యే ఆలోచన ఏదీ లేదని ఆ పార్టీ ప్రతినిధి రాజేంద్ర చౌదరి ప్రకటించారు. ప్రొఫెసర్ రామ్ గోపాల్ యాదవ్ కానీ, మరో నేత కానీ వెళ్లే అవకాశం ఉందన్నారు. నాలుగు రాష్ట్రాల ఫలితాలు వెలువడిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారా? అని అడిగినప్పుడు, ఇండియా కూటమి సమావేశం గురించి తమకు ముందస్తు సమాచారం లేదని ఆయన సమాధానమిచ్చారు. మరోవైపు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం తనకు డిసెంబర్ 6న కోల్‌కతాలో ముందస్తు కార్యక్రమాలు ఉన్నందున కూటమి సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్టు చెప్పారు. తమకు ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే కోల్‌కతా సమావేశాన్ని మార్చుకునే ఉండేవాళ్లమని తెలిపారు.

ఆసక్తి చూపని నితీష్

విపక్ష పార్టీల నేతలను స్వయంగా కలుసుకుని ఇండియా బ్లాక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సైతం డిసెంబర్ 6వ తేదీ సమావేశానికి ఆసక్తి కనబరచడం లేదని తెలుస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఇండియా బ్లాక్‌కు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ బిజీగా ఉందని నితీష్ ఇటీవల విమర్శించారు.

## అధ్యక్ష పదవి నుంచి వైదొలగండి

### -మధ్యప్రదేశ్ పీసీసీ చీఫ్ కమల్‌నాథ్ కోరిన పార్టీ అధిష్ఠానం

భూపాల్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తప్పక గెలుస్తామనుకున్న మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నది. సీఎం శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, అధికార మార్పు తప్పదని ఆ పార్టీ తొలి నుంచి చెబుతూ వచ్చింది. తిరుగులేని మెజార్టీతో తాము ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోనున్నామని స్పష్టం చేసింది. ఎన్నికలు ముగిశాయి.. ఫలితాలు వచ్చాయి. తీరా చూస్తే బీజేపీకి వచ్చిన సీట్లలో సగం కూడా హస్తం పార్టీకి రాకపోవడంతో ఆశలు అడియాశలయ్యాయి. దీంతో ఈసారి మనదే అధికారమని, బీజేపీ సర్కార్‌పై జనాల్లో తీవ్ర అసంతృప్తి ఉందని నమ్మిస్తూ వస్తున్న మధ్యప్రదేశ్ పీసీసీ చీఫ్, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఆయన వల్లే పార్టీకి కోలుకోలేనివిధంగా దెబ్బ తగిలిందని నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష పదవి నుంచి దిగిపోవాలని పార్టీ అధిష్ఠానం ఆయనను కోరినట్లు వార్తలు వస్తున్నాయి.సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌పై ప్రజా వ్యతిరేకతకుతోడు తమ ప్రభుత్వాన్ని కూలదోశారనే సానుభూతి తోడవుతుందనే నమ్మకంతో ప్రచారం కూడా సరిగా నిర్వహించలేదని పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ నిర్వహించినన్ని సభలు కూడా ఏర్పాటు చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలను కలుపుకుపోకుండా కమల్‌నాథ్ ఏకపక్షంగా వ్యవహరించారని, దీంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా చూడటంలో విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. బీజేపీ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపలేకపోయారని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కూడా చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆయన కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ఓటమి చవిచూడాల్సి వచ్చిందని చెబుతున్నారు.ఇక గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో పార్టీ పగ్గాలు కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్ వద్దే ఉన్నాయని.. వారిద్దరు 70 ఏండ్ల వయస్సు దాటిపోయారని, ఇప్పటికైనా వారిని నాయకత్వ బాధ్యతల నుంచి తొలగించాలని పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో వలే యువ నాయకుడిని పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని అప్పుడే పార్టీకి పూర్వవైభవం వస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం కమల్‌నాథ్‌ను పీసీసీ అధ్యక్ష పదవి నుంచి దిగిపోవాలని కోరినట్లు ప్రచారం జరుగుతున్నది. ఈనేపథ్యంలో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను కమల్‌నాథ్ కలువనున్నారని తెలుస్తున్నది. ఇండియా కూటమి సమావేశం సందర్భంగా ఖర్గేతో ఆయన సమావేశమవుతారని వార్తలు వస్తున్నాయి.ఈ నెల 3న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలోని 230 స్థానాల్లో పోటీచేసిన కాంగ్రెస్ 66 చోట్ల మాత్రమే గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో అధికారం వస్తుందని అనుకున్నచోట మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది.

## చేతల ప్రభుత్వం గురించి పిచ్చికూతలు కూస్తే ప్రజలే బుద్ధి చెబుతారు..

అమరావతి, డిసెంబర్ 5:సీఎం జగన్ చేస్తున్న సహాయక చర్యలు చూసి తెలుగు తమ్ముళ్లు ఓర్వలేకపోతున్నారని మంత్రి రోజా విమర్శించారు. మొగుడు కొట్టినందుకు కాదు తోడికోడలు దెప్పినందుకు ఏడ్చింది అన్న చందంగా టీడీపీ నాయకుల పరిస్థితి ఉందని మంత్రి రోజా వ్యంగ్యం ప్రదర్శించారు.

అందుకే ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, పచ్చ మీడియాలో పిచ్చి కూతలు కూసి, పచ్చి రాతలు రాయించి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే వాళ్ల హయాంలో చేసిన సహాయం గురించి మాట్లాడాలని, అలా కాకుండా చేతల ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని రోజా స్పష్టం చేశారు.

## దొడ్డిదారిన జగన్ రాజధానిని విశాఖకు తరలింపు

### -ఎన్నికలకు మూడు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గుర్తుకొచ్చిందా
### - అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది
### -తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్ర విమర్శలు

విశాఖపట్నం డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఎక్స్ వేదికగా తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోసారి స్పష్టంగా చెప్పింది. ఇప్పటికైనా మీ కళ్లు తెరవండి జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఎన్నికలకు మూడు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గుర్తుకొచ్చిందా జగన్మోహన్‌రెడ్డి...? మీ రాజధాని మాకొద్దు మహాప్రభో.. మా విశాఖలో మునుపటి ప్రశాంతతను మిగల్చాలని విశాఖ వాసులు వాపోతున్నారు. గౌరవ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం కార్యాలయాల మార్పు కుదరదని చెప్పిన తీర్పు ను గౌరవించకుండా.. ఉత్తరాంధ్ర అభివృద్ధి పర్యవేక్షణను కారణంగా చూపుతూ క్యాంపు కార్యాలయాల పేరుతో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించవలసిన అవసరం ఏమి వచ్చింది. చట్ట పరంగా సాధ్యం కాదని తేలడంతో దొడ్డిదారి మార్గాలను జగన్ ఎంచుకున్నారు. విశాఖ ప్రజలు చాలా తెలివైన వారు.. మీ మాటలను నమ్మే పరిస్థితిలో లేరు.. మీరు చేస్తున్న మోసాన్ని విశాఖ వాసులు పసిగట్టేశారు. 2024 లో మీ ప్రభుత్వ పతనం ఇదే విశాఖ నుంచే ప్రారంభం అవుతుందని జగన్ మోహన్ రెడ్డి గుర్తుంచుకోవాలి" అని గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## "గ్రామ మంచిత్రను ప్రారంభించిన పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:గ్రామ పంచాయతీల్లో ప్రాదేశిక ప్రణాళిక రూపకల్పనను ప్రోత్సహించడానికి, 'గ్రామ్ మంచిత్ర' (https://grammanchitra.gov.in) పేరిట భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) అప్లికేషన్‌ను కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. జియో-స్పేషియల్ సాంకేతికతను ఉపయోగించి గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రాదేశిక ప్రణాళికను నిర్వహించడానికి ఈ అప్లికేషన్ గ్రామ పంచాయతీలకు వీలు కల్పిస్తుంది. వివిధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మరింత స్పష్టత, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) నిర్ణయాల్లో మద్దతు అందించడానికి ఏకీకృత జియో-స్పేషియల్ వేదికను ఇది అందిస్తుంది.

ఆస్తుల సంబంధిత పనుల్లో జియో-ట్యాగ్‌తో కూడిన ఫోటోలు తీయడానికి మొబైల్ ఆధారిత పరిష్కారం ఎంయాక్షన్‌సాఫ్ట్‌ను కూడా మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. దీని ద్వారా ఆస్తుల జియో ట్యాగింగ్ మూడు దశల్లో జరుగుతుంది. అవి (1) పని ప్రారంభానికి ముందు (2) పని జరుగుతున్న సమయంలో (3) పని పూర్తయినప్పుడు. సహజ వనరుల నిర్వహణ, జల వనరుల సంరక్షణ, కరవు నివారణ, పారిశుద్ధ్యం, వ్యవసాయం, చెక్ డ్యాములు, నీటిపారుదల మార్గాలు మొదలైన వాటికి సంబంధించిన అన్ని పనులు, ఆస్తుల సమాచారాన్ని ఇది నిల్వ చేస్తుంది. ఎంయాక్షన్‌సాఫ్ట్‌ను యాప్ ద్వా జియో-ట్యాగ్ చేసిన ఆస్తుల వివరాలు గ్రామ మంచిత్రలో అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల, గ్రామ పంచాయతీల్లో చేయాల్సిన వివిధ అభివృద్ధి పనుల్లో మరింత స్పష్టత వస్తుంది.

ఆర్థిక సంఘం నిధుల ద్వారా సృష్టించిన ఆస్తులను జియో ట్యాగ్ చేస్తారు. పంచాయతీ స్థాయిలో జియో ట్యాగ్ చేసిన ఆస్తుల జీఐఎస్ సమాచారాన్ని గ్రామ మంచిత్ర యాప్‌లో చూడవచ్చు. గ్రామ పంచాయతీ అధికారులు వాస్తవిక, సాధించాల్సిన అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో జీఐఎస్ సాంకేతికతను ఉపయోగించుకునే ప్రణాళిక సాధనాలను గ్రామ మంచిత్ర అందిస్తుంది. ఈ సాధనాలు అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అవసరమైన సంభావ్య ప్రాంతాలను గుర్తించడం, ఆస్తులపై నిఘా, ప్రాజెక్టు ఖర్చులను అంచనా వేయడం, ప్రాజెక్టుల ప్రభావాన్ని అంచనా వేయడం వంటి అభివృద్ధి ప్రణాళికల తయారీలో నిర్ణయాలు తీసుకునేందుకు మద్దతు అందిస్తాయి.

కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కపిల్ మోరేశ్వర్ పాటిల్ ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారం అందించారు.

## రెండు బస్సులు ఢీ.. 15 మందికి తీవ్రగాయాలు

అమరావతి, డిసెంబర్ 5:రెండు బస్సులు ఢీకొని 15మందికి తీవ్రగాయాలైన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వినుకొండ నుంచి విజయవాడకు ప్రయాణికులతో బయల్దేరిన ఆర్టీసీ బస్సు.. బెంగళూరు వెళ్తున్న ప్రైవేటు బస్సు పెట్లూరిపాలెం వద్ద అదుపుతప్పి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అతి వేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. ప్రమాదానికి గురైన బస్సులను తొలగించిన పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## నా అడ్డు తొలగించుకోవాలనుకుంటే కిరాయి హంతకులను పెట్టి ఒకేసారే చంపేయండి

### -పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు

కడప డిసెంబర్ 5 (ఎస్ ప్రెస్ న్యూస్ ): సీఎం జగన్‌పై పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. "జగన్ రెడ్డి పోలీసులను అడ్డంపెట్టుకొని నన్ను చంపాలని ప్రయత్నించారు. నన్ను అరెస్ట్ చేసిన రోజున ఓ గదిలో ముసుగులు ధరించిన కొత్త వ్యక్తులు తుపాకి గురిపెట్టి అనేక ప్రశ్నలతో బెదిరించారు.

పులివెందుల్లో జగన్ రెడ్డి పైన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని నాపై కుట్రపన్నారు. పోలీసుల పేరుతో ఎవరినో రంగంలోకి దింపి ఇలా చెదిరించేవారిని పులివెందుల భాషలో ఏమంటారో మీకు తెలుసు.

నన్ను చంపి అడ్డు తొలగించుకోవాలనుకుంటే కిరాయి హంతకులను పెట్టి ఒకేసారే చంపేయండి. ఇలాంటి దిగజారుడు పనులు చేస్తే పులివెందుల ప్రజలు మిమ్మల్ని వెలివేస్తారు." అని బీటెక్ రవి హెచ్చరించారు.

## తుపాన్‌లో ఎప్పుడూ మేమేనా బాధితులం.. చెన్నై మేయర్‌పై విశాల్ గరం గరం



హైదరాబాద్, డిసెంబర్ 5:మిచౌంగ్ తుపాను ధాటికి తమిళనాడు ప్రజలు భయం గుప్పిట్లో జీవిస్తున్నారు. రెండు రోజులు విరుచుపడుతున్న మిచౌంగ్ తుపాను ఇవాళ ఉగ్రరూపం దాల్చింది. చెన్నైలోని చాలా ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలో అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే తమిళనాడు వ్యాప్తంగా ఎనిమిది మంది మరణించగా.. చాలామంది ఇంకా వరద ముంపులోనే ఉన్నారు. దీంతో వరదలను నివారించడంలో ప్రభుత్వం విఫలమైందంటూ స్టార్ హీరో విశాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు చెన్నై మేయర్ ప్రియా రాజన్, గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ అధికారులను ఉద్దేశించి ట్వీట్ చేశారు.విశాల్ తన ట్వీట్‌లో రాస్తూ..' ప్రియమైన శ్రీమతి ప్రియా రాజన్ (చెన్నై మేయర్), కమిషనర్‌తో సహా గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌లోని ఇతర అధికారులు సురక్షితంగా మీ కుటుంబాలతో బాగా ఉన్నారని ఆశిస్తున్నా. ఎందుకంటే వరద నీరు, డ్రైనేజీ మీ ఇళ్లలోకి ప్రవేశించదు. మరీ ముఖ్యంగా మీకు ఆహారం, విద్యుత్ సరఫరా ఉంటుం దని ఆశిస్తున్నా. మీరు ఉన్న ఇదే నగరంలో నివసిస్తున్న పౌరులుగా మీలా సురక్షితమైన స్థితిలో లేరు. డ్రైనేజీ కాలువ ప్రాజెక్ట్ మొత్తం సింగ పూర్ కోసమా లేదా చెన్నై కోసమాఅంటూ నిలదీశారు. అంతే కాకుండా.. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు 2015లో మేమే రోడ్లపైకి వచ్చాం. మళ్లీ 8 ఏళ్ల తర్వాత ఇంత అధ్వాన్నమైన పరిస్థితి ఎందుకు వచ్చిందో మాకు తెలియజేయగలరని కోరుతున్నా. మేం ఆపదలో ఉన్నప్పుడు వారికి ఆహారం, నీరు అందిస్తూనే ఉంటాం. కానీ ఈ సమయంలో ప్రతి నియోజకవర్గానికి చెందిన ప్రతినిధుల ఒదరూ బయటకు వచ్చి సహాయం చేయాలని కోరుకుంటున్నా. ఈ విషయాన్ని చెప్పేందుకు సిగ్గుతో తలదించుకుంటున్నా. అద్భుతం కోసం ఎదురుచూడకుండా సాధారణ పౌరులే డ్యూటీ చేయాలి. గాడ్ బ్లెస్' అంటూ పోస్ట్ చేశారు. కాగా.. విశాల్ ఇటీవలే మార్క్ ఆంటోనీ చిత్రంతో ప్రేక్షకులను అలరించాడు.

# రైస్ మిల్లుల్లో ఎన్ఫోర్స్‌మెంట్ తనిఖీలు

## వడ్లకు లెక్కా పత్రం ఉండాలి:డి టీ మాచన రఘునందన్



హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వడ్ల మిల్లింగ్ వివరాలను, రైతుల వివరాలను ఎప్పటికపుడు నమోదు చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాడు ఆయన కడ్తాల్ ఆమన గల్లు మార్గం లో ఉన్న రైస్ మిల్లు లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..కొందరు మిల్లర్లు వడ్లను ఇష్టానుసారం కొని మిల్లింగ్ చేస్తున్నారని వారు నిర్ణీత పద్ధతిలో వడ్ల పరిమాణం,రైతుల వివరాలను సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. రేషన్ బియ్యం ను కొన్ని మిల్లుల్లో కొని దందా చేస్తున్నారన్న ఆరోపణలు ఫిర్యాదుల నేపథ్యం లో.. రైస్ మిల్లు లను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు

# ఎవరితోనైనా డేటింగ్ చేశారా'?.. పీవీ సింధుకు ఊహించని ప్రశ్న..

## – డేటింగ్ చేయడంలో తప్పేమీ లేదు..ఒకవేళ ఆ టైమ్ వస్తే అది జరుగుతుంది

హైదరాబాద్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); భారత స్టార్ షట్లర్, రెండుసార్లు ఒలింపిక్ విజేత పీవీ సింధు ఈ ఏడాది టైటిల్ కోసం నిరీక్షిస్తోంది. అయితే.. ఈమధ్య ఒక పోడ్‌కాస్ట్‌లో సింధుకు ఊహించని ప్రశ్న ఎదురైంది.వ్యక్తిగత విషయాల్ని చాలా గోప్యంగా ఉండేలా చూసుకొనే ఆమెను ఎవరితోనైనా డేటింగ్ చేశారా అని అడిగారు. అందుకు సింధు తాను సింగిల్‌గానే ఉన్నానని బదులిచ్చింది. సింధు పోడ్‌కాస్ట్‌లో మాట్లాడిన వీడియో టీఆర్ఎస్ క్లిప్స్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో పెట్టారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది.ఆ వీడియోలో డేటింగ్ చేశారా? అనే ప్రశ్నకు సింధు.. 'లేదు. నేను ఎవరితోనూ డేటింగ్ చేయలేదు. డేటింగ్ చేయడంలో తప్పేమీ లేదు. ఒకవేళ ఆ టైమ్ వస్తే అది జరుగుతుంది. ఇప్పటికైతే నేను సింగిల్‌గానే ఉన్నాన'ని చెప్పింది. 'ప్రస్తుతానికి నా ఫోకసంతా బ్యాడ్మింటన్ మీదే. ఒలింపిక్స్‌లో పతకం గెలవడమే నా అంతిమ లక్ష్యం' అని ఆమె చెప్పుకొచ్చింది. మీకు భాగస్వామి కావాలని అనుకుంటున్నారా? అనే ప్రశ్నకు సింధు.. 'ఆ విషయం గురించి నేను అసలు ఆలోచించడం లేదు. అయితే.. నాకు పార్ట్‌నర్ కావాలి. కానీ, విధి ఏం నిర్ణయించిందో. నుదిటి మీద ఏం రాసుంటే అదే జరుగు తుంది' అంటూ తెలివిగా సమాధానం చెప్పింది.

# ఏపీ రాష్ట్రానికి మెయిన్ విలన్ జగన్

## –మోసగాళ్ళు అంతా చేరి సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారు
## – మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : మోసగాళ్ళు అంతా చేరి సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... నాలుగేళ్ల పాలనలో బలహీన వర్గాలు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. బలహీన వర్గాల మాన, ధన, ప్రాణాలకు విలువ లేదన్నారు. సినిమాలో విలన్ పాత్రని వైసీపీ మనుషులు పోషిస్తున్నారని విమర్శించారు. ఏపీ రాష్ట్రానికి మెయిన్ విలన్ జగన్ అని అన్నారు.

బీసీలను 74 మందిని హతమార్చిన ప్రభుత్వం ఇది అని విరుచుకుపడ్డారు. రిజర్వేషన్‌లను తగ్గించడం, దళిత పథకాలను రద్దు చేసిన ప్రభుత్వం ఇది అంటూ మండిపడ్డారు.దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన ప్రభుత్వం ఇది అని.. చంపిన వాళ్ళే సానుభూతి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కుహనా మేధావులు అంత ప్రజల ముందుకు వస్తున్న మేరుగ నాగార్జున లాంటి వాళ్ళు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నలుగురు రెడ్ల చేతిలో రాష్ట్రం ప్రభుత్వం ఉందన్నారు. ఒకరికి ఉద్యోగం కానీ, కాంట్రాక్ట్ రావాలంటే ఎవరో ఒక రెడ్డి చెప్పాలన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని రెడ్లకు పాదాక్రాంతం చేసిన వీరా మాట్లాడేద అని అన్నారు. "బీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులారా మీకు ఆత్మాభిమానం లేదా? వైసీపీ ది బస్సు యాత్ర కాదు దగాకోరుల దండయాత్ర, దండగమారి యాత్ర. ఈ వైసీపీ నయవంచలకు బుద్ధి చెప్పండి. రాయదుర్గంలో సామాజిక బస్సు యాత్ర తుస్సు మనడం ఖాయం" అని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# హైకోర్టులో ఏపీ ప్రభుత్వానికి చుక్కెదురు

## -ఫీజు నియంత్రణ ప్రక్రియను తోసిపుచ్చిన ధర్మాసనం

అమరావతి డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజు నియంత్రణ మండలి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేసిన ప్రక్రియను ధర్మాసనం తోసిపుచ్చింది. ఇంజనీరింగ్ కళాశాలల ఖర్చులలో భాగంగా కమిషన్ విధించిన పరిమితులు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. కమిషన్ కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే ఇలాంటి చట్ట వ్యతిరేక ప్రక్రియను చేసిందని న్యాయస్థానం పేర్కొంది. కమిషన్ చట్ట ప్రకారంగా తిరిగి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, రెగ్యులేటరీ కమిషన్ తరపున సుదేశ్ ఆనంద్ వాదనలు వినిపించారు

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారంటే ఆందోళన చెందాల్సింది బీజేపీనే: అఖిలేష్ యాదవ్

లక్నో, డిసెంబర్ 5: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు 'ఇండియా' కూటమిని మరింత బలోపేతం చేస్తాయని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచినందున ఐక్యంగా బీజేపీని ఓడించాలనే కసి ప్రతిపక్ష పార్టీల్లో మరింత పెరుగుతుందని చెప్పారు. దేశ ప్రజలు బీజేపీని తుదముట్టించాలని కోరుకుంటున్నారని తెలిపారు.ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బట్టి ప్రజలు మార్పును కోరుకుంటున్నారనే విషయం స్పష్టంమైందని, ఒక్క మధ్యప్రదేశ్‌లో తప్ప అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారిపోయాయని అఖి లేష్ అన్నారు. కాబట్టి ఈ ఫలితాలను చూసి ఆందోళన చెందాల్సింది బీజేపీనే అని చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో ప్రజలు కేంద్రంలో కూడా ప్రభుత్వాన్ని మార్చబోతున్నారని జోష్యం చెప్పారు. అధికార బీజేపీపై జనం ఆగ్రహంతో ఉన్నారని విమర్శించారు.

# కర్ణి సేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్‌ను దుండగులు కాల్చిచంపిన దుండగులు

జైపూర్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాజస్థాన్‌లోని జైపూర్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణి సేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగామెడి ను దుండగులు కాల్చిచంపారు. దుండగులు ఆయన ఇంట్లోకి చొరబడి ఆయనపై కాల్పులు జరిపినట్టు ప్రాథమిక సమాచారం. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు, సీనియర్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు.విశ్వసనీయ వర్గాల కథన ప్రకారం, సుఖదేవ్ సింగ్‌ను చంపుతామంటూ గతంలో లారెన్స్ విష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన సంపత్ నెహ్రా నుంచి పోలీసులకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఘటన జరిగిన వెంటనే భారీగా పోలీసులు బలగాలను శ్యామ్‌నగర్ ప్రాంతంలో మోహరించారు. అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. గన్‌మెన్ నరేంద్రపై కూడా దుండగులు కాల్పులు జరిపినట్టు చెబుతున్నారు. అయితే సుఖ్‌దేవ్ సింగ్‌పై అగంతకులు ఎన్ని రౌండ్ల కాల్పులు జరిపారనేది తెలియాల్సి ఉంది.

రాష్ట్రీయ కర్ణి సేనతో చాలాకాలంగా సుఖ్‌దేవ్ సింగ్‌కు అనుబంధం ఉంది. కొద్దికాలం క్రితం కర్ణిసేనతో విభేదాలు రావడంతో ఆయన రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణి సేన పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేశారు.

బాలీవుడ్ చిత్రం పద్మావత్, గ్యాంగ్‌స్టర్ ఆనంద్ పాల్ ఎన్‌కౌంటర్ కేసు తర్వాత రాజస్థాన్‌లో జరిగిన పలు ధర్నాలతో ఆయన పేరు బాగా ప్రచా రంలోకి వచ్చింది. ఈ అంశాలకు సంబంధించిన పలు వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌గ్ర్భ్యాంతి

మరోవైపు, సుఖ్‌దేవ్ సింగ్ గోగామేడిని ఆగంతకులు కాల్చిచంపిన ఘటనపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌గ్ర్భ్యాంతి వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీస్ కమిషనర్‌ను కోరినట్టు చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, బీజేపీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే రాష్ట్రాన్ని నేరాల నుంచి విముక్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సుఖ్‌దేవ్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు భగవంతుడు ఆత్మనిబ్బరం కలిగించాలని కోరుకుంటున్నట్టు ఆయన ట్వీట్ చేశారు.

# చిప్ ఉన్న ఏ ఇవిఎం మిషన్‌నైనా హ్యాక్ చేయవచ్చు

భోపాల్ డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల విశ్వసనీయతపై కాంగ్రెస్ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ సింగ్ మరోసారి ప్రశ్నించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిన రెండ్రోజుల అనంతరం ఈవీఎంల అంశాన్ని ఆయన భోపాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో లేవనెత్తారు."చిప్ ఉన్న ఏ మిషన్‌నైనా హ్యాక్ చేయవచ్చు. 2003 నుంచి ఈవీఎంల ద్వారా ఓటింగ్‌ను నేను వ్యతిరేకిస్తున్నాను. మన భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ప్రొఫెషనల్ హ్యాకర్ల చేతిలో పెట్టేందుకు మనం సమ్మతించాలా ఇదొక ప్రాథమిక ప్రశ్న. అన్ని రాజకీయ పార్టీలు దీనిని పరిష్కారం కనుగొనాలి. మన భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈసీఐ, సుప్రీంకోర్టును కోరుతున్నాను" అని దిగ్విజయ సింగ్ అన్నారు.

# తుఫాను బాధిత రైతులను ఆదుకోవాలి : ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

హైదరాబాద్, డిసెంబర్ 5: మిగ్‌జాం తుఫాను ప్రభావంతో అతలాకుతలమై తీవ్రంగా నష్టపోయిన ఏపీ రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చేతికొచ్చిన ధాన్యం, అరటి, జొన్న పంటలు నీట మునిగి వేలాది ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రకృతి విపత్తులు మిగిల్చిన నష్టంతో రైతులు కుదేలవుతున్నారన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా తడిసిన, నేలకొరిగిన ధాన్యాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంతో కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని తోట విజ్ఞప్తి చేశారు. కుండపోత వర్షం, ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి వడిపోయాయన్నారు. దీంతో గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి గ్రామీణ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నారని వాపోయారు. పూర్తిగా జలమయమైన లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పించి ప్రభుత్వం వారిని అన్నీ విధాలుగా ఆదుకోవాలని కోరారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు అవసరమైన సహాయక చర్యల్లో పాల్గొనాలని తోట పిలుపునిచ్చారు.

# అందరికీ అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే లాస్య నందిత

హైదరాబాద్, డిసెంబర్ 5: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా లాస్యనందిత విజయం సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఆమెకు అన్ని వర్గాల ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం పలువురు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలులు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమా నాలు, పార్టీ శ్రేణుల సమిష్టి కృషితోనే తాను భారీ మెజార్టీతో విజయం సాధించానని ఆమె తెలిపారు. తనకు అపూర్వ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు అన్నివిధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ప్రజలకు మరింత సేవచేసి, తన తండ్రి సాయన్న పేరు నిలబెడతానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు భాగ్యశ్రీ శ్యాంకుమార్, సీనియర్ నాయకులు శ్యాంకుమార్, మహిళా నేతలు విజయలక్ష్మి, మనీషా, ఈశ్వరమ్మ, నాగ భార్గవితో పాటు శివ నారాయణ్ శర్మ, అజయ్ శర్మ, భాస్కర్ ముదిరాజ్, హరి, పలు వార్డులకు చెందిన సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

## – సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి

సిద్దిపేట డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); శీతాకాలం వచ్చిందంటే చాలు చలి... పులిలా ప్రజలను వణికిస్తుంది. ఈ నెల ప్రారంభం నుంచి తెలంగాణలో చలి తీవ్రత ఎక్కువైంది. శీతాకాలంలో వాతావరణంలో ఆకస్మాత్తుగా చోటు చేసుకునే మార్పుల వల్ల, మంచు కురవడం వల్ల ఆరోగ్యం పై విపరీతంగా ప్రభావం చూపుతుంది. ఈ ఏడాది అప్పుడే చలిగాలులు ప్రజలను వనికిస్తున్నాయి. దీనితో ప్రజలకు ఆరోగ్యపరంగా అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

జబ్బులు–వ్యాప్తి చెందే విధానము: చలికాలంలో జలుబు తొందంగా వ్యాపిస్తుంది. వాతావరణంలో వ్యత్యాసాలు, అత్యల్ప ఉష్ణోగ్రతల వల్ల గాలి ద్వారా వేగంగా సోకే వ్యాధి . ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి ఇది గాలి ద్వారా వ్యాపిస్తుంది. జలుబు వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు రెనొరస్ గాలిలోకి ప్రవేశించి సమీపంలోని వ్యక్తులకు గాలి రూపంలో ప్రవేశిస్తుంది.

లక్షణాలు: గొంతు పొడి భారడం, నసగా ఉండటం, ముక్కు భిగబట్టి ఉండటం, వరుస తుమ్ములు ఉన్నట్లయితే జలుబు వచ్చినట్లు నిర్ధారణ చేసుకోవాలి. నివారణ చర్యలు : జలుబు వచ్చినప్పుడు దానికి సంబంధించిన యాంటీబయోటిక్ ఇంజక్షన్ గాని మాత్రలు గాని తీసుకోవాలి, జలుబు తగ్గడానికి దాదాపు వారం రోజులు సమయం పడుతుంది. శారీరక విశ్రాంత అవసరము. గృహములో వేడి నీటి ఆవిరిలు పట్టడం వలన తగ్గించవచ్చు. వారంలోపు తగ్గకపోతే వైద్యులను సంప్రదించాలి. ముక్కు శుభ్రం పరుచుకున్నప్పుడు చేతులను సబ్బుతో కడుక్కోవాలి. అలాగే ఫ్లూ జ్వరాలు ఈ కాలంలో విజృంభిస్తాయి. ఉన్నట్టుండి శరీరంలో సలువలు మొదలై జ్వరం వచ్చిన భావన కలుగుతుంది. వేడినీరు దమ్ము పట్టి వెంటనే వైద్యుని సంప్రదించాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి తెలిపారు.

కీళ్ల నొప్పులు – వ్యాధి విధానము: చలికాలంలో వీచే చలిగాలులకు బలహీనముగా ఉన్న వ్యక్తులకు, కీళ్ల సంబంధిత వ్యాధులు ఉన్న వ్యక్తులకు, కీళ్ల నొప్పులు తీవ్రంగా వస్తాయి.

వీటి లక్షణాలు: కీళ్ల నొప్పులు వచ్చిన వ్యక్తుల్లో ఎముకల జాయింట్స్ వద్ద విపరీతమైన నొప్పి వస్తుంది. నివారణ చర్యలు: కీళ్ల వ్యాధులకు గురైన రోగులు చలికాలంలో వీచే గాలులకు దూరంగా ఉండటం చాలా మంచిది. శీతాకాల గాలులకు కీళ్లలో ఉండే సైనోవియల్ ఫ్లూయిడ్ అనే జిగట పదార్థం తగ్గుతుంది. దీంతో సూక్ష్మ క్రిములు దాడి చేయడం వల్ల నొప్పులు అధికంగా ఉంటాయి. చలిగాలులకు దూరంగా ఉంటూ తగు జాగ్రత్త తీసుకోవా సంప్రదించాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి తెలిపారు.

పొడి చర్మం – వ్యాప్తి చెందే విధానము: గాలిలో ఉండే అధిక తేమతో శరీరంలో తేమలో వ్యత్యాసాల వల్ల చర్మం పొడిబారుతుంది. దీని లక్షణాలు: చర్మం పొడి మారుతుంది. చర్మం పెలుసులుగా తయారవుతుంది. పగుళ్లు ఏర్పడతాయి. నివారణ చర్యలు: చర్మం పొడిబారకుండా మాయిశ్చరైజర్ ను వాడాలి. స్నానానికి సబ్బులు బదులుగా వరి పిండి వాడాలి. దుస్తులు శరీరాన్ని మొత్తం కప్పి ఉంచేలా వస్త్రధారణ చేయాలి. శీతల గాలులకు దూరముగా ఉండాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి తెలిపారు.

నరాలు, కండరాల సంబంధిత వ్యాధులు వ్యాప్తి చెందే విధానము: చలిగాలుల వల్ల తేమలో ఉండే వైరల్ వల్ల వస్తుంది. నరాల, కండరాల వ్యాధులు వచ్చినప్పుడు వ్యక్తి కండరాలు బిగుసుకుపోయినట్లు, నరాలు లాగినట్లు అనిపిస్తాయి. నివారణ చర్యలు: శీతాకాలంలో రక్తనాళాలు బిగుసుకు పోతాయి. దీనికి వ్యాయామము చేయటం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత పెరిగి రక్తం సక్రమంగా సరఫరా అవుతుంది. కండరాలు చలికి ప్రభావితం అవడం వల్ల దాని నివారణకు వ్యాయామము చేయడం మంచి ఫలితాలను ఇస్తుందని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

గుండె జబ్బులు వ్యాప్తి చెందే విధానము; ఇది వ్యక్తి యొక్క ఆరోగ్యము, ఆహార నియమాలపై ఆధారపడి ఉంటుంది. శీతాకాలంలో ఈ వ్యాధి ప్రభావం కొంచెం ఎక్కువే. దీని లక్షణాలు గుండెల్లో నొప్పి, శ్వాసలో ఇబ్బందిగా అనిపిస్తుంది. నివారణ చర్యలు: దీనికి అధిక కొలెస్ట్రాల్ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదు. శీతాకాలంలో ఉదయం మార్నింగ్ వాక్ కు వెళ్ళవద్దు. శీతాకాల గాలుల వల్ల శ్వాసలో ఇబ్బంది ఉంటుంది. గాలిలో తేమ వల్ల శ్వాస తీసుకోవడంలో లోపాలు ఏర్పడతాయి. అందుకోసం చలికాలం ముగిసే వరకు ఈ వ్యాధిగ్రస్తులు గాలులతోజాగ్రత్తగా ఉండాలి అని లిల్లీ మేరి తెలిపారు.

కోరింత దగ్గు వ్యాప్తి చెందే విధానము: శీతాకాలంలో చిన్నపిల్లలకు వ్యాపించే వ్యాధులలో కోరింత దగ్గు ముఖ్యమైనది. ఇది గాలి ద్వారా అతివేగంగా చిన్నపిల్లలకు వ్యాప్తి చెందుతుంది. కోరింత దగ్గు అనేది బోరో పెర్టా పేరుసిన్ అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందుతుంది.

లక్షణాలు: కోరింత దగ్గు చిన్న పిల్లలకు సోకుతుంది. ఇది శీతాకాలంలో వీచే గాలులకు వేగంగా వ్యాపిస్తుంది. ఇది వచ్చిన వ్యాధిగ్రస్తులు పిల్లి దగ్గినట్లు దగ్గుతారు. పొడి దగ్గు, శ్వాస తీసుకున్న తర్వాత ఎడతెరపి లేకుండా దగ్గటం ఈ వ్యాధి ముఖ్య లక్షణం. నివారణ చర్యలు: చిన్నపిల్లలను చలిగాలులకు దూరంగా ఉంచాలి. దగ్గు వచ్చినప్పుడు చేతి రుమాలు అడ్డంపెట్టి దగ్గాలి. దగ్గు ఒక రోజులో తగ్గకపోతే వైద్యుని సంప్రదించాలి అని లిల్లీ మేరి తెలిపారు.

సీజన్ వ్యాధులతో జాగ్రత్త ఎలా : తమ పని పూర్తి చేసుకున్న తర్వాత చేతులను శుభ్రముగా సబ్బుతో కడుక్కోవాలి. చలికాలంలో జలుబు, గొంతు సంబంధిత వ్యాధులు, శ్వాసకోస వ్యాధులు, కీళ్ల నొప్పులు, చర్మం పొడి భారటం, చిన్నపిల్లలకు మూర్ఛవ్యాధి, ముక్కులో నుంచి నీరు కారే వ్యాధులు, ఫ్లూజ్వరము గుండె సంబంధిత వ్యాధులు సంక్రమిస్తాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

# పీఎం గతి శక్తి 61వ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ 61వ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఎన్పీజీ ) సమావేశం పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) శ్రీమతి సుమితా దావ్రా అధ్యక్షతన జరిగింది. 2023 డిసెంబర్ 1 న న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో(తి)పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన, ప్రతిపాదిత ఆర్థిక మండలాల మ్యాపింగ్ గుర్తించిన 100 ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు జరుగుతున్న తీరును సమీక్షించింది.

రోడ్డు రవాణా ,రహదారుల మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ, విద్యుత్ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్స్ శాఖ, ఫార్మాస్యూటికల్స్ శాఖ, మత్స్య మంత్రిత్వ శాఖ , సంబంధిత మంత్రిత్వ శాఖలు/లు, పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమ, ఎలక్ట్రానిక్స్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ కు చెందిన దాదాపు 60 మంది అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన ప్రాజెక్టుల వివరాలను డీపీఐఐటీ ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) కార్యదర్శి వివరించారు. వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన 39 ప్రాజెక్టులు, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో 36 ప్రాజెక్టులు అమలు జరుగుతు న్నాయని, కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 1463 డేటా లేయర్‌లను అప్‌లోడ్ చేస్తున్నామని, సాధనాల అభివృద్ధి, సాధించిన విజయాల వివరాలను డీపీఐఐటీ ప్రత్యేక కార్యదర్శి వివరించారు. వంటి పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద చేపట్టిన కార్యక్రమాల్లో 8 ఉత్తమ విధానాలను గుర్తించి 2023 అక్టోబర్ 13న 'కాంపెండియం ఆఫ్ పీఎం గతిశక్తి' ను ఆవిష్కరించామని తెలిపారు.

2023–24 ఆర్థిక సంవత్సరం లో ప్రాధాన్యతా క్రమం కింద మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులను పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద వివిధ మంత్రిత్వ శాఖలు గుర్తించాయి రవాణా , ఓడరేవులు, బొగ్గు, ఉక్కు, ఎరువులు మరియు ఆహార ధాన్యాల రంగాలకు పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలు కల్పించేందుకు 2023–24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో వంద ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం 75,000 కోట్ల రూపాయలు కేటాయించింది. పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద సమగ్రమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక కోసం, సమగ్ర అభివృద్ధి సాధించడానికి వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాలు 1300 పైగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించాయని ప్రత్యేక కార్యదర్శి (లాజిస్టిక్స్) తెలిపారు. జౌళి మంత్రిత్వ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన పీఎం మిత్రా పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మెగా ఫుడ్ పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండళు ,ఇప్పటికే ఉన్న, ప్రతిపాదిత ఆర్థిక మండలాల మ్యాపింగ్ చేపట్టాల్సి ఉంటుందని శ్రీమతి సుమితా దావ్రా పేర్కొన్నారు.

వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాల అధికారులు ప్రాజెక్టుల తాజా పరిస్థితిని వివరించారు. పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ పోర్టల్‌లో మంజూరు చేసిన 8 పీఎం మిత్ర పార్కుల మాపింగ్ ను జౌళి మంత్రిత్వ శాఖ పూర్తి చేసింది. 129 ఫార్మా క్లస్టర్లు మరియు 23 మెడికల్ డివైజ్ క్లస్టర్ ప్రాజెక్టలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఫార్మాస్యూటికల్స్ విభాగం నివేదించింది. భారతదేశంలోని అన్ని శిక్షణా సంస్థలను పశు సంవర్ధక,పాడి పరిశ్రమ శాఖ మ్యాప్ చేసింది. మౌలిక సదుపాయాలు కల్పించడానికి చేపట్టిన ప్రధాన ప్రాజెక్టుల వివరాలను, పూర్తి చేసిన ప్రాజెక్టుల వివరాలను రైల్వే మంత్రిత్వ శాఖ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అందించాయి. 13 గుర్తించబడిన ప్రాజెక్ట్‌లపై నవీకరణ వివరాలను నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అందించింది. బహుళ రవాణా ప్రాజెక్టుల నిర్మాణం, అన్ని ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడానికి పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ పోర్టల్ వినియోగంపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. . ఇతర మంత్రిత్వ శాఖలు/ విభాగాలు తమ సంబంధిత ప్రాజెక్ట్‌లపై తాజా వివరాలు అందించాయి.

ప్రాజెక్ట్‌ల మ్యాపింగ్‌లో సాధించిన గణనీయమైన పురోగతిపై శ్రీమతి సుమితా దావ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను గుర్తించడానికి పీఎం గతిశక్తి పోర్టల్‌ను విస్తృతంగా ఉపయోగించాలని సమావేశంలో నిర్ణయించారు.పీఎం గతిశక్తి కింద గుర్తించబడిన ప్రాజెక్టులు ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం అందించి,, వస్తువులు, సేవల రవాణాను సులభతరం చేయడం, మెరుగైన ఉత్పాదకత సాధించడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధికి డిమాండ్–ఆధారిత విధానం కోసం పెట్టుబడులను ఆకర్షించడానికి ఉపయోగపడతాయి.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేలు సాయం అందించండి..నాదేండ్ల మనోహర్



తెనాలి, డిసెంబర్ 5: మిగ్ జామ్ తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ . తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ. 20 వేల చొప్పున తక్షణ సాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వదిలి రైతాంగాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని కోరారు. ఫసల్ బీమా పథకం చెల్లించని నిర్లక్ష్య వైఖరికి, అసమర్థతకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని కోరారు. ప్రతి గింజను కొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు ప్రభుత్వం విడుదల చేసిన రూ. 2 కోట్ల సాయం ఏ విధంగానూ చాలదన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు భరోసా నింపే విధంగా జనసేన పార్టీ నిలబడుతుందని తెలిపారు.

మంగళవారం తెనాలి కార్యాలయంలో తుపాను పరిస్థితులపై ఆయా జిల్లాల నాయకులతో ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు.

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "అతి తీవ్రమైన తుపాను మిగ్ జామ్ బాపట్ల వద్ద తీరం దాటింది. రెండు మూడు గంటల పాటు భూతలం మీద కూడా తీవ్ర ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలతోపాటు ఏడు జిల్లాలపై ఈ తుపాను తీవ్ర ప్రభావం చూపుతుందని తెలుస్తోంది. రైతులకు నష్టం కలిగించే విధంగా, సామాన్యులకు ఇబ్బంది కలిగించే విధంగా పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకానితనం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. కనీసం నీరందించలేని పరిస్థితుల్లో సొంతంగా మోటర్లు పెట్టుకుని రైతులు కష్టపడి పంటలు కాపాడుకున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి దురదృష్టకర పరిస్థితులు రావడం బాధ కలిగిస్తోంది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామాల్లో నష్టపోయిన రైతాంగానికి మా జనసైనికులు, నాయకులు అండగా నిలిచి సహకారం అందిస్తారు.రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకుండా రైతుకి నష్టం కలిగించారు

తెనాలి మండలంలో 15 వేల ఎకరాలు, కొల్లిపర మండలంలో 18 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. తుపాను ప్రకటనలతో రాత్రింబవళ్లు కష్టపడి కొంత మంది కోతలు పూర్తి చేశారు. అయితే అది పది శాతం కూడా మించలేదు. కోతలు పూర్తయిన 10 శాతంలో ఎంత మంది మిల్లర్లకు అమ్ముకున్నారో కూడా చెప్పలేము. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకానికి రాష్ట్రం వాటా చెల్లించకుండా రైతుల్ని ముంచింది. రైతులకు మేమే కడతామని చెప్పి మరీ అపార నష్టం కలిగించారు. గత రెండేళ్లు బీమా కింద కేంద్రం సుమారు రూ. 1100 కోట్లకు పైగా పరిహారం చెల్లించింది. ఈ ఏడాది రాష్ట్ర వాటా చెల్లించకపోవడంతో బీమా వర్తించదని తేల్చేసింది. రైతులకు ఫసల్ బీమా పథకం వర్తించకుండా చేసిన అజ్ఞాని ముఖ్యమంత్రి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కేవలం 16 మంది రైతులకు మాత్రమే బీమా వర్తించింది. ఇంత నష్టం వాటిల్లినప్పుడు బీమా కట్టకపోతే రైతాంగం ఏమైపోతారు.ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి.. కరవు మండలాల ప్రకటన వ్యవహారంలో కూడా ప్రభుత్వం ఇలాగే వ్యవహరించింది. ఏడు జిల్లాల్లో 465 మండలాల్లో కరువు పరిస్థితులు ఉంటే కేవలం 103 మండలాలను మాత్రమే కరవు మండలాలుగా ప్రకటించింది. ప్రభుత్వ చర్యలు రైతాంగానికి అపార నష్టం కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితికి ముఖ్యమంత్రి కచ్చితంగా బాధ్యత వహించాలి. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి, రైతులకు న్యాయం జరిగే ఏర్పాటు చేయాలి" అన్నారు.

ఈ సమావేశంలో పార్టీ నేతలు బండారు రవికాంత్, ఇస్మాయిల్ బేగ్, హరిదాసు గౌరీశంకర్, యెర్రు వెంకయ్య నాయుడు, దివ్వెల మధుబాబు, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వం “కుమ్మర్లను”ఆదుకోవాలి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి75 సం।।రాలు ఐనప్పటికీ కేంద్ర ‘రాష్ట్ర ప్రభుత్వాలు” స్వదేశీ ఉత్పత్తుల” అభివృదికి. గ్రామీణ వృత్తుల ఆధునికీకరణకు ఆధునాతన సాంకేతికతను ఆశించిన మేరకు అందించడలో విఫలమైనాయి.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి ఉపాధి అవకాశాల కల్పనలోబహుముఖ పాత్ర పోషించే “కులవృత్తులైన” చేనేత, కుమ్మర వృత్తి, కమ్మరి, వడ్రంగి, మేదరి మొదలగు వృతుల ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ తగ్గడం వల్ల గ్రామీణ వృత్తుల మీద ఆధారపడిన కార్మికులు ఈవృత్తులను వదులుకొని (నిస్క్రమించి) పట్టణాలకు వలస వెళ్లి రోజువారీ కూలీలుగా మారి శ్రామిక మార్కెట్లో ఎక్కువ గంటలు పనిచేస్తూ తక్కువవేతనాలు పొందుతు శ్రమదోపిడికి గురౌతున్నారు.

కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలు పొందడం లేదు. గ్రామీణ చేతివృత్తులు కూడు పెట్టని దశకు చేరుకున్నాయి. నాడు కుల వృత్తిని మించింది లేదు గువ్వల చెన్నా” అన్న నానుడి నేడు “కుల వృతులను వదిలిందే మిన్న” అన్న సంస్కృతి సమాజములో చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో కొలువు తీరనున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రములోని 14 లక్షల జనాభా వున్న కుమ్మర కుల వృతిదారులు సమస్యలు పరిష్కరిస్తుందనే ఆశతో ఉన్నారు. తమ ఆకాంక్షలు ఆశలు తీర్చి కుమ్మర్ల జీవితాలలో వెలుగు తేస్తుందనే కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు.

## ప్లాస్టిక్ డిమాండ్ కుమ్మర వృత్తి

ప్లాస్టిక్ ఉత్పత్తులకు, సిల్వర్ వస్తువులకు మార్కెట్లో గిరాకీ పెరిగటం. వల్ల గ్రామీణప్రాంతాల్లో కుమ్మరవృత్తి కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించాయి . ఎంతో “కళానైపుణ్యం” తో కూడుకున్న కుమ్మర వృత్తి ఆదరణలేక అంతరించే పరిస్థితులు నెలకొన్నాయి.కుమ్మర వృత్తి కూడు పెట్టని దుస్థితిలో కొట్టుమిట్టాడటం శోచనీయం.

## మానవ నాగరకత కుమ్మర వృత్తి

“మానవ నాగరికతకు తొలి మెట్టు కుమ్మరి కుండ ఆయువు పట్టుగా” నిలిచి మానవ చరిత్ర సంస్కృతి వారసత్వ అవశేషాల అధ్యయనానికి దోహద పడే కుమ్మర వృత్తి అంతరించే దశకు చేరుకుంది.మానవాళికి ఆహారాన్ని వండుకోవడానికి వంట పాత్రలు సమకూర్చి. మానవ జాతికి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించి (కలిగించి) ప్రజారోగ్యానికి పర్యావరణ పరిరక్షణకు ప్రతినిధిగా నిలిచిన కుమ్మర వృత్తి కార్మికులు ఉపాధి లేకదుర్భరమైనజీవితాలను వెల్లదీస్తున్నారు.

## మానవ మనుగడ కుమ్మరవృత్తి

మనిషి పుట్టుక ‘పెళ్లి’ చావు మరియు దైవకార్యక్రమాల్లో కుమ్మర ఉత్పత్తులు కుండలు ‘గురుగులు కూర వండు కోవటానికి ఎసులలు అటికెలు నీటినిలువ కు తొట్టిలు రంజాన్ లు ‘కదువలు ‘పెళ్ళిలో ఐరేని కుండలు వినియోగిస్తారు.

మానవ మనుగడలో మట్టి పాత్రలు ప్రధాన పాత్ర పోషించాయన్నది చారిత్రిక సత్యం ఇందుకు మోహంజదారో” హరప్ప మసపుటోనియా’ సిందూ నాగరికత అధ్యయనాల్లో వెల్ల డైంది .

ఆధునిక కాలంలో నూతన గృహ ప్రవేశం’ ప్రభుత్వ భ్వవనాల భూమి పూజ ‘దేవతలకు సమర్పించే బోనాలు మొన్నగు “శుభ “మరియు ‘ దైవ’ కార్యక్రమాల్లో కుమ్మర కుండలు ఉపయోగిస్తారు. మానవ జాతి మనుగడకునాగరికత :సంస్కృతికి’కుమ్మర కుండకు విడదీయలేని సంబంధం వుంది. మట్టిని నమ్ముకొని మానవాళి మనుగడ కొరకు పర్యావరణ రక్షణకు కవచంగా నిలిచిన కుమ్మర కుల వృత్తి ఉనికిని కోల్పోయే స్థితిలో వుంది.

## ప్రపంచీకరణ కుమ్మర వృత్తి

ప్రపంచీకరణ విసిరిన “పంజాకు” కుమ్మర వృత్తి కుదేలైంది..వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామికీకరణ, కార్పొటీకరణ,పట్టణీకరణ, జనాభా పెరుగుదల ప్లాస్టిక్ వినియోగంపై పెరిగిన క్రేజీ మార్కెట్ ప్రకటనలవల్ల ప్రజల్లో పెరిగిన విదేశీసంస్కృతి స్టీలు పాత్రలు’ ప్లాస్టిక్’ సిల్వర్ అల్యూమినియం వినియోగం బాగాపెరిగింది. మార్కెట్ మాయాజాలంలో మట్టి పాత్రలకు ఆదరణ లేక డిమాండ్ తగ్గింది.

కుమ్మర వృత్తి కూడుపెట్టని స్థితికి దిగజారింది కులవృత్తినివదులుకొని ప్రైవేట్’అసంగటితరంగంలోకి కుమ్మరి వృత్తి కార్మికులు వలస పోయి అల్ప వేతనాలకుపనిచేస్తూ శ్రమ దోపిడికి గురై రెక్కాడితే డొక్కాడని స్థితిలో కఠిన పేదరికంఅనారోగ్యానికిగురవుతున్నారు. దినసరి వేతన కార్మికులుగా (అడ్డాకూలీలుగ) జీవితాలు వెల్లడిస్తున్నారు.

## పేదరికం కుమ్మర వృత్తి

జీవనోపాధి లేక దారిద్ర్య రేఖ కింద జీవిస్తూకనీస అవసరాలు తీర్చుకోని దుస్థితిలో వున్నారు. విద్య, వైద్యము పక్కాగృహ వసతి లేక నిరుద్యోగం , నిరక్షరాస్యత ఆకలిచావులు, అల్ప పౌష్టికాహారంఅప్పుల బాధలు కుమ్మర వృత్తిదారుల పాలిట శాపాలుగా మారాయి .

## ప్రభుత్వం కుమ్మర్ల సంక్షేమం

ప్రభుత్వాలు’ కుమ్మరవృత్తి దారుల సంక్షేమానికి ఆర్థికవికాసానికి సమగ్రమైన పథకాలు అమలు చేయక పోవటం వల్ల కుమ్మర వృత్తి దారుల సాంఘిక ‘ఆర్థిక వికాసం సామాజిక వికాసంఎండ మావిగా మారటం శోచనీయం. ప్రభుత్వాలు ఇతర కుల వృత్తులను అన్నిరకాలుగా ఆదుకుంటున్న విధంగా కుమ్మ వృత్తిని ఆదుకోవాలి. మానవ నాగరికత మానవ చరిత్ర నిర్దారకు ఉపయోగపడే కుమ్మరి వృత్తి కిపూర్వ వైభవం తేవాలి.

## ఆధునిక సాంకేతికత కుమ్మర వృత్తి

ఆధునిక సాంకేతికతను సమాచార రంగములో వస్తున్న నూతన సాంకేతిక విధానాల పట్ల ఉత్పత్తి పద్ధతుల పట్ల కుమ్మర యువతకు అవగాహన శిక్షణా కార్యక్రమాలను నిరంతరం. కొనసాగించి కుమ్మర యువతలో శ్రామిక సామర్థ్యం పెంపొందించే ఉత్పత్తి విధానాలకు “వృత్తినైపుణ్యాభివృద్ధి”కి పెద్దపీట వెయ్యాలి.

## మౌలిక వసతులు కల్పించాలి

ప్రభుత్వం కుమ్మర వృత్తికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. కుండలు కాల్చడానికి వాము బట్టీలు పెట్టుకోవటానికి స్థలము సమకూర్చాలి. చెరువుల్లో నుండి కుమ్మరి మట్టిని ఉచితంగా తీసుకోవడానికి ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు అమలుకు నోచుకోక పోవడం వల్ల కుమ్మర మట్టిని పొందడంలో కుమ్మర వృత్తి దారులు సమస్యలు ఎదుర్కొంటున్నారు.

మట్టి సేకరణ తదితర ముడిసరుకులు, తమ ఉత్పత్తులకు స్టోరేజ్ వసతి అడవుల నుండి ఉచితంగా కలప వాము కాల్చడానికి పొరక తీసుకోవడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రెవిన్యూ అటవీ శాఖ అధికారులు అమలు చేసేట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెయ్యాలి. ప్రభుత్వాలు విధించే సీవరేజ్ సెస్, వృత్తి పన్ను నుండి కుమ్మర వృత్తిని మినహాయించాలి.

చాకలి , మంగలి వృత్తులకు ఇస్తున్న ఉచిత విద్యుత్తు సౌకర్యం కుమ్మర వృత్తి దారులు ఉపయోగించే విద్యుత్తు “సారెకు” ఇవ్వాలి.

కుమ్మర వృత్తి దారులకు షేడ్స్ నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా భూమిని స్థలాన్ని కేటాయించాలి.

గ్రామ పంచాయితీ, మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ నెలకొల్పిన షాపింగ్ కాంప్లక్స్‌ల్లో కుమ్మర వృత్తి దారుల ఉత్పత్తుల అమ్మకానికి ఉచితంగా వసతి కల్పి

రైతు బజారులో కుమ్మర.వృత్తి ఉత్పత్తులు అమ్ముకోవడానికి స్థలం కేటాయించాలి. కుమ్మర్ల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యము కలిపించిమార్కెట్లో విధించే పన్నుల నుండి మినహాయింపు ఇవ్వాలి.

## కుమ్మర్లను బి ‘సి”ఏ”గ్రూపులో చేర్చాలి

ప్రభుత్వం కుమ్మర్లు సామాజికంగా విద్యా ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందడానికి విద్యా ఉపాధి రంగాల్లో పోటీని ఎదుర్కోవటానికి “కుమ్మర కులాన్ని “బిసి ఏ” గ్రూపులో చేర్చాలి.

## ఇన్సూరెన్స్ పథకాలు

కేంద్ర ప్రభుత్వ భవిష్య నిధి పథకం ఇన్సూరెన్స్ , ఆరోగ్య బీమా సౌకర్యం కుమ్మర వృత్తి కార్మికులకు వర్తింప చెయ్యాలి. కుమ్మర వృత్తి కార్మికులను కార్మిక మంత్రిత్వ శాఖ లేబర్ గుర్తింపు కార్డులు ఆరోగ్య కార్డులు ఉచితంగా అందించాలి.



–నేదునూరి కనకయ్య
944024771

# చెన్నైని ముంచెత్తిన మిగ్‌జాం తీవ్రతుఫాను: 8 మంది మృతి

## -ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలతో నీటమునిగిన చెన్నపట్నం



చెన్నై డిసెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: మిగ్‌జాం తీవ్రతుఫాను తమిళనాడు రాజధాని చెన్నైని ముంచెత్తింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలతో చెన్నపట్నం నీటమునిగింది. భారీ వర్షాల ధాటికి వరదలు పోటెత్తడంతో చాలా ప్రాంతాల్లో ఇండ్లలోకి నీరుచేరింది. లోతట్టు ప్రాంతాల్లో ఛాతీ వరకు నీళ్లు ప్రవహిస్తున్నాయి. చెంబరంబాక్కమ్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల చాలా ప్రాంతాలు నదులు, సరస్సులను తలపిస్తున్నాయి. దీంతో ప్రజలు ఇండ్లపైకి చేరారు. కూవమ్ నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో నెర్కుంద్రమ్ ప్రాంతంలోని బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తున్నది. కాగా, మిగ్‌జాం తుఫాను వల్ల చెన్నైలో ఇప్పటివరకు మరణించినవారి సంఖ్య ఎనిమిదికి పెరిగిందని పోలీసులు తెలిపారు. తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పది జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. చెన్నై, తిరువల్లూరు, చెంగల్పట్టూ, కాంచీపురం, రాణిపేట్, వెళ్లూరు, తిరుపత్తూరు, తిరువన్నమళై, విళ్లుపురం, కన్యాకుమారి జిల్లాల్లో వర్షం కురుస్తుందని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది.

### విద్యాసంస్థలకు సెలవు

2015నాటి తుఫాన్ విపత్తును గుర్తుకుతెస్తూ చెన్నైలో మిజ్‌జాం బీభత్సం సృష్టించింది. రోడ్లపై పెద్దయెత్తున వరద నీరు చేరడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. అనేక ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. తుఫాన్ ప్రభావిత జిల్లాల్లోని విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు, బ్యాంకులకు మంగళవారం సెలవు ప్రకటించారు.

# మిల్లెట్ల ఉత్పత్తికి ప్రోత్సహం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (ఐరాస) 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటిం చింది. 2022-23లో దేశంలో మిల్లెట్స్ (శ్రీ అన్న) మొత్తం ఉత్పత్తి 17.32 మిలియన్ టన్నులు. 20 22-23లో రాష్ట్రం/యుటి వారీగా మిల్లెట్స్ (శ్రీ అన్న) ఉత్పత్తి అను బంధం-ఎలో ఇవ్వబడింది. IYM 2023 లక్ష్యాలను సాధించడానికి మరియు మిల్లెట్స్ (శ్రీ అన్న)ను ప్రోత్సహించడానికి అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం (IYM ) 2023 వేడుకల పట్ల భారత ప్రభుత్వం బహుళ వాటాదారుల విధానాన్ని అమలు చేస్తోంది. మిల్లెట్స్ ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి, వ్యవసా యం మరియు రైతు సంక్షేమ శాఖ 28 రాష్ట్రాలు డ 2లోని అన్ని జిల్లాల్లో జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద పోషక-తృణధాన్యాలపై ఉప-మిషన్‌ను అమలు చేస్తోంది. కేంద్రపాలిత ప్రాంతాలు అనగా. జమ్మూ డ కాశ్మీర్ మరియు లడఖ్. ఔఈబాఓ?ఔబీబీతీతి తృణధాన్యాలు కింద, పంట ఉత్పత్తి మరియు రక్షణ సాంకేతికతలు, పంట వ్యవస్థ ఆధారిత ప్రదర్శనలు, కొత్తగా విడుదల చేసిన రకాలు/హైబ్రిడ్‌ల యొక్క ధృవీకృత విత్తనాల ఉత్పత్తి డ పంపిణీ, సమీకృత పోషక మరియు తెగుళ్ల నిర్వహణపై రాష్ట్రాలు/జుల ద్వారా రైతులకు ప్రోత్సాహకాలు అందించబ డతాయి. మెళుకువలు, మెరుగైన వ్యవసాయ పనిముట్లు/సాధనాలు/వనరుల పరిరక్షణ యంత్రాలు, నీటి పొదుపు పరికరాలు, పంటల సీజన్‌లో శిక్షణల ద్వారా రైతుల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఈవెంట్‌లు/వర్క్‌షాప్‌లు నిర్వహించడం, విత్తన మినీకిట్‌ల పంపిణీ, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం మొదలైన వి. భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చడానికి ‘శ్రీ అన్న’ కోసం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఎఐఓఖీ), హైదరాబాద్‌ని జా మరియు అంతర్జాతీయ స్థాయిలో అ త్యుత్తమ అభ్యాసాలు, పరిశోధన మరి యు సాంకేతికతలను పంచుకోవడానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రకటించబడింది.

**IN THE COURT OF THE I[ST] ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS AT SECUNDERABAD O.S.NO.89 OF 2022**

BETWEEN:
P. Narsing Rao ..Plaintiff
AND
Sri Sai Seva Educational Society & another ..Defendants

To
Sri Sai Seva Educational Society (Regd No.82/ 2005), Represented by Komireddy Maruthi, Having its Registered Office at H.No.16-116, Hazurnagar,Village and Mandal, Nalgonda District- 508204

Please take notice that the above named plaintiff had filed the above suit againt you and another for recovery of money. In the above suit, as you are not taking summons and avoiding the same, thus the Hon'ble Court was pleased to order notice through substitute service, by publishing the same in the news paper. Thus, take notice that the above suit is posted to **29/12/2023** for your appearance. There fore, please take notice and appear in person or through advocate before the Hon'ble 1st Addl. Chief Judge, City Civil Courts, at Secunderabad on **29/12/ 2023** at 10.30 A.M. failing which the matter will be adjudicated in your abse nce.

(BY ORDER OF THE COURT)

**G.V.S. RAMAIAH NAIDU**
**VENKATESWARI**
**M.B. MANDAKINI**
**CH. NEELIMA**
**R. SOUMYA**
Advocates
Flat No.202, 12-5-35, Deepthi Chambers Opp. N.I.N., Tarnaka Secunderabad.
CellL 9246536536

# స్కిల్ డెవలప్‌మెంట్..ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు అప్‌గ్రేడ్ కు రూ.100 కోట్లతో ప్రణాళికలు

హైదరాబాద్, డిసెంబర్ 5: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను అప్‌గ్రేడ్ చేసేందుకు రూ.100 కోట్లతో ప్రణాళికలు సిద్ధమయ్యాయని ఆర్థిక మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) నైపుణ్యాభివృద్ధి, శిక్షణా సంస్థలను పునర్నిర్వచించటానికి సిద్ధమవుతోందన్నారు. అధిక నాణ్యత, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని రూపొందించడంలో ఏపీఎస్ఎస్డీసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కియా మోటార్స్, ఎల్‌డటీ, జేఎస్డబ్ల్యు, శామసాంగ్, అల్ట్రాటెక్, షిండియర్ ఎలక్ట్రిక్, హ్యాండయ్ స్టీల్, జాన్సన్ లిఫ్ట్ అండ్ ఎస్కలేటర్స్ వంటి ప్రధాన పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఉంటుందన్నారు. ఇవన్నీ నైపుణ్యాభివృద్ధి ప్రయత్నాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు.

యువత స్వాభావిక సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడంలో నైపుణ్యాభివృద్ధి మూలస్తంభం అన్నారు. యువతకు సాధికారత కల్పించే శిక్షణా కార్యక్రమాలు రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపిస్తాయన్నారు. మా కార్మికుల నైపుణ్యాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా కెరీర్‌లను రూపొందించడం మాత్రమే కాకుండా సంపన్నమైన ఆంధ్రప్రదేశ్‌కు పునాది నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ద్వారా రాష్ట్రం పురోగతి, శ్రేయస్సును ప్రోత్సహిస్తూ ఈ రంగంలో మారుతున్న డిమాండ్‌లకు సరిపోయే శ్రామిక శక్తిని ఉత్పత్తి చేయగలుగుతామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతిక పురోగతికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను ఆధునీకరించడంలో చురుకుగా నిమగ్నమై ఉందన్నారు. ప్రఖ్యాత పరిశ్రమలతో ఈ సహకార ప్రయత్నం ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, నైపుణ్య కళాశాలలు, ఎన్ఏసీ కేంద్రాల అంతర్గత మౌలిక సదుపాయాలు, మానవ వనరులను మెరుగుపంచడంపై దృష్టి పెడుతుందని తెలిపారు. 227 ప్రభుత్వ సంస్థలను ఆధునీకరించడం, పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా కోర్సు కంటెంట్‌ను మెరుగుపరచడం, డిమాండ్‌కు తగ్గ కోర్సులను రూపొందించడం, ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టీవోటీ) కోసం పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని పెంచడం వంటివి కీలక లక్ష్యాలు అన్నారు. ఇది సంస్థలను “పరిశ్రమ-కమ్-శిక్షణ కేంద్రాలు”గా రీబ్రాండింగ్ చేస్తూ శ్రామికశక్తిని అభివృద్ధి చేయడానికి విద్యా పర్యావరణ వ్యవస్థలో కంపెనీలను అనుసంధానిస్తుందన్నారు. స్కిల్ గ్యాప్ అనాలిసిస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెటప్, కరికులం డెవలప్‌మెంట్, ఇండస్ట్రీ పార్టనర్‌షిప్‌లు వంటి కీలక భాగాలలో ఉన్నాయన్నారు. 188 సంస్థలు, 203 పరిశ్రమల టై-అప్‌లు, 144 పరిశ్రమలతో ఎంవోయూలను ఆధునీకరించడంతో ఒకటో దశలో పురోగతి అన్నారు.

ఈ సందర్భంగా ఉపాధి, శిక్షణా డైరెక్టర్ బీ నవ్య మాట్లాడుతూ నైపుణ్యాల అభివృద్ధికి మార్గదర్శకత్వం వహించడంలో చరిత్రతో, ఆధునికీకరణలో పెట్టుబడి అనేది శ్రామికశక్తిని శక్తివంతం చేయడంలో మా అంకితభావాన్ని ప్రతిధ్వనిస్తుందని తెలిపారు. ఇన్‌స్టిట్యూట్‌లు పరిశ్రమ-కమ్-శిక్షణా కేంద్రాలుగా పరిణామం చెందడం, ప్రధాన పరిశ్రమలతో వ్యూహాత్మక సహకారం కలదన్నారు. డైనమిక్ ఎకానమీ డిమాండ్‌లకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడంపై దృష్టి పెట్టామని తెలిపారు. సెప్టెంబరు 2023 నాటికి ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాల అభివృద్ధిలో అగ్రగామిగా ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాలలో గణనీయంగా ఉపాధి అవకాశాలను అందించిందన్నారు.

# భారత రాష్ట్రపతి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవాన్ని గౌరవించారు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:ఈరోజు (డిసెంబర్ 5, 2023) న్యూఢిల్లీలోని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవంలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ సంస్కృతం మన సంస్కృతికి గుర్తింపుగా నిలిచిందన్నారు. ఇది మన దేశ ప్రగతికి ఆధారం కూడా. సంస్కృత వ్యాకరణం ఈ భాషకు అసమానమైన శాస్త్రీయ ఆధారాన్ని ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇది మానవ ప్రతిభ సాధించిన అద్వితీయమైన విజయం మరియు దీని గురించి మనం గర్వపడాలి.

సంస్కృతం ఆధారిత విద్యా విధానంలో గురువు లేదా ఆచార్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్రపతి అన్నారు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తారని మరియు వారి ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతతో ముందుకు సాగుతారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. మరియు, ఉపాధ్యాయులు జీవితాంతం విద్యార్థులను ఆశీర్వదిస్తారు మరియు ప్రేరేపిస్తారు.

వివేకవంతులు తమ మేధస్సును ఉపయోగించి ఉత్తమమైన వాటిని స్వీకరిస్తారని రాష్ట్రపతి అన్నారు. తెలివితక్కువ వ్యక్తులు ఇతరుల సలహాపై ఏదైనా స్వీకరించడం లేదా తిరస్కరించడం. మన సంప్రదాయాల్లో శాస్త్రోక్తంగా, ఉపయుక్తంగా ఉన్నవాటిని అంగీకరించాలని, మూస, అన్యాయం, పనికిరాని వాటిని తిరస్కరించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. మనస్సాక్షి ఎప్పుడూ మెలకువగా ఉండాలి.

భారతీయ సంప్రదాయాలపై విశ్వాసం ఉంచడం ద్వారా మన యువత 21వ శతాబ్దపు ప్రపంచంలో తమ సముచిత స్థానాన్ని సంపాదించుకోవాలని జాతీయ విద్యా విధానం 2020 సంకల్పించిందని రాష్ట్రపతి అన్నారు. మన దేశంలో నైతికత, మతపరమైన ప్రవర్తన, దాతృత్వం మరియు అన్నింటికీ-మంచి వంటి జీవిత విలువల ఆధారంగా మాత్రమే విద్య పురోగతిలో అర్ధవంతంగా పరిగణించబడుతుంది. ఇతరుల సంక్షేమం కోసం నిరంతరం నిమగ్నమై ఉండే వారికి ఈ ప్రపంచంలో ఏదైనా సాధించడం కష్టమేమీ కాదని ఆమె పేర్కొన్నారు.

అందరితో కూడిన ప్రగతి ఏ సున్నిత సమాజానికైనా లక్షణమని రాష్ట్రపతి అన్నారు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం బాలికల విద్యార్థులను ప్రోత్సహించాలని, వారి ప్రతిభను ప్రదర్శించేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాలని ఆమె కోరారు.

# ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన డిజిటలైజేషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5:బీమా కంపెనీల ద్వారా క్లెయిమ్‌ల పారదర్శక లెక్కింపు మరియు పరిష్కారం కోసం, క్లెయిమ్‌ల మాడ్యూల్, డిజిక్లెయిమ్ అభివృద్ధి చేయబడింది మరియు అమలు చేయబడింది. ఖరీఫ్ 2022 సీజన్‌లో అన్ని క్లెయిమ్‌లు బీమా కంపెనీ ద్వారా కాకుండా నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ (ఔఐఎఖ) ద్వారా పని చేయబడతాయి మరియు పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఖఈఓ) ఉపయోగించి రైతుల ఖాతాలకు చెల్లించబడతాయి, వీటిని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పర్యవేక్షించవచ్చు. రైతులు డిజిక్లెయిమ్ మాడ్యూల్‌ను ఆపరేట్ చేయరు మరియు కేవలం ఉనీఎ డ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే. కార్యనిర్వాహకులు దీనికి యాక్సెస్ కలిగి ఉంటారు. అయితే, క్లెయిమ్‌ల పరిష్కారంపై, రైతుకు లింక్‌తో కూడిన నోటా పంపబడుతుంది, దీని నుండి రైతు క్లెయిమ్‌ల చెల్లింపు స్థితిని ట్రాక్ చేయవచ్చు

ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన కార్యాచరణ మార్గదర్శకాలు క్రమబద్ధమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని అందిస్తాయి. ప్రాథమిక స్థాయిలో, ఫిర్యాదుల పరిష్కారం కోసం, రైతులు, బ్యాంకులు, బీమా కంపెనీలు మొదలైన వాటిపై ఫిర్యాదు అందిన 7 రోజులలోపు ప్రతిస్పందించడానికి ప్రతి బ్లాక్ డ జిల్లా బ్లాక్/జిల్లా స్థాయి ఫిర్యాదుల పరిష్కార అధికారిని నియమించింది. బ్లాక్ స్థాయిలో అసంతృప్తి ఉంటే, జిల్లా మేజిస్ట్రేట్/కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ (ఆఉఖీఅ) ముందు ఈ విషయాన్ని తీసుకురావచ్చు. జిల్లా స్థాయిలో ఏదైనా పార్టీ నిర్ణయంతో విభేదిస్తే; ఆఉఖీఅ నిర్ణయం నుండి 15 రోజులలోపు రాష్ట్ర స్థాయి ఫిర్యాదుల పరిష్కార కమిటీ (ౡఉఖీఅ)కి ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది. ౡఉఖీఅకి నోడల్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ/సెక్రటరీ నేతృత్వం వహిస్తారు. ౡఉఖీఅ ఫిర్యాదు అందిన 15 రోజులలోపు ఫిర్యాదును పరిష్కరించాలి. కమిటీ నిర్ణయాన్ని అన్ని పార్టీలు ఆమోదించాలి.

కృషి రక్షక్ పోర్టల్ డ హెల్ప్‌లైన్ - రైతులు తమ ఫిర్యాదులు/ఆందోళనలు/ప్రశ్నలను తెలియజేయడానికి వీలుగా డిజిటల్ పోర్టల్ మరియు కాల్ సెంటర్‌తో కూడిన ఒకే టోల్-ఫ్రీ ఫోన్ నంబర్ ఇంటిగ్రేటెడ్ ఫిర్యాదుల పరిష్కార విధానం అభివృద్ధి చేయబడింది.

# ఎన్‌బయో యొక్క ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన క్లాస్ బి ఆటోక్లేవ్‌లతో స్టెరిలైజేషన్ మరియు ఇన్ఫెక్షన్ నియంత్రణను మెరుగుపరుస్తోన్న తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్, డిసెంబర్ 5:ఎన్‌బయో గ్రూప్ ౦ఉ గ్రూప్ ఎజి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్లాస్ బి ఆటోక్లేవ్‌లను ప్రవేశపెట్టడంతో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ తమ ఇన్‌ఫెక్షన్ నియంత్రణ మరియు శానిటైజేషన్ ప్రోటోకాల్‌లను విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉన్నాయి. మెడికల్ ఆటోక్లేవ్ స్టెరిలైజేషన్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన ఎన్‌బయో గ్రూప్ ౦ఉ, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో అధునాతన స్టెరిలైజేషన్ పద్ధతుల యొక్క క్లిష్టమైన అవసరాన్ని పరిష్కరించడానికి దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తోంది.ఔఋఎ ఆయోగ్ ద్వారా భారతదేశంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న మూడవ రాష్ట్రంగా గుర్తించబడటంతో పాటుగా, ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ మైలురాళ్ళు ఉన్నప్పటికీ, తెలంగాణా ఆసుపత్రిలో సంక్రమించే ఇన్ఫెక్షన్‌లతో సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రతిస్పందనగా, ప్రభుత్వం నెలవారీ అంటువ్యాధుల నియంత్రణ సమీక్షలను ప్రారంభించింది. తెలంగాణ ఆరోగ్య శాఖ తాజా వార్షిక నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని 300 ఆసుపత్రులలో 10 మాత్రమే యాంత్రిక లాండ్రీ వ్యవస్థను కలిగి ఉన్నాయి మరియు 204 సౌకర్యాలు మాత్రమే నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఔఖియా) ధృవీకరణను కలిగి ఉన్నాయి.బోర్డ్ మెంబర్ డ గ్లోబల్ బిజినెస్ హెడ్ శ్రీమతి కరోలినా మట్రాకా మరియు ఎన్‌బియో గ్రూప్ ౦ఉ బిజినెస్ హెడ్ ఆఫ్ ఇండియా శ్రీ ప్రశాంత్ ఆరెర్ మాట్లాడుతూ “ఏపీ , తెలంగాణ రాష్ట్రాలు మాకు ప్రాధాన్యత రాష్ట్రాలు . అతి తక్కువ వ్యవధిలో, మేము కాంపాక్ట్ పోర్టబుల్ ఫీచర్‌తో సహా మా అత్యాధునిక ఉత్పత్తులు విస్తృత శ్రేణికి సులభంగా అందుబాటులో ఉండేలా చూసుకుంటూ, ప్రధాన భారతీయ మెట్రో నగరాల్లో బలమైన ఉనికిని ఏర్పరచుకున్నాము” అని అన్నారు

# క్రీడాకారులకు ఇండియన్ ఆయిల్ ప్రోత్సాహం



హైదరాబాద్, డిసెంబర్ 5: దేశంలోని క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఇండియన్ ఆయిల్ ముందుంటుందని ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య తెలిపారు. వరల్డ్ నెంబర్ వన్ పారా ఆర్చర్ శీతల్ దేవిని ఇండియన్ ఆయిల్ కుటుంబంలోకి స్వాగతం పలికారు. ఈ ఈవెంట్ లో శీతల్ దేవికి పదవీకాల లేఖను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ఆయిల్ దేశంలోని క్రీడా ప్రతిభకు మద్దతు ఇవ్వడంలోనూ, ప్రపంచ స్థాయి ఛాంపియన్‌లను ప్రోత్సహించడంలోనూ ముందుందన్నారు. శీతల్ దేవి ఇండియన్ ఆయిల్ స్పోర్టింగ్ గెలాక్సీలో షైనింగ్ స్టార్ అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి చేతులు లేని ఆర్చర్‌గా ఆమె ప్రయాణం మెచ్చుకోదగిన దన్నారు. ఆమె కలలను సాకారం చేయడంలో మరిన్ని అవార్డులు గెలుచుకోవడంలో ఆమెకు కంపెనీ సపోర్ట్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పారా ఆర్చర్ శీతల్ దేవి మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నన్ను చేర్చుకుని కొత్త శిఖరాలను అధిరోహించేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు ఇండియన్ ఆయిల్‌కు ధన్యవాదాలు అన్నారు.

శీతల్ తాను ఎదుర్కొన్న సవాళ్లు, తన తల్లిదండ్రులు, కోచ్‌ల మద్దతు, దేశం కోసం అవార్డులు గెలుచుకోవాలనే తన సంకల్పంపై మాట్లాడారు. కష్టపడితే ఏదైనా సాధ్యమన్నారు. పట్టుదలతో ప్రతిదీ సాధ్యమేనన్నారు. శీతల్ దేవి అచంచలమైన దృఢ సంకల్పం, అసాధారణ విజయాన్ని కలిగి ఉంది. కేవలం 16 సంవత్సరాల వయస్సులో ఇటీవలి ఆసియా పారా గేమ్స్‌లో రెండు బంగారు పతకాలు, ఒక రజత పతకం సాధించారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి పారా -ఆర్చర్‌గా పారా స్పోర్ట్స్ వార్షికోత్సవాలలో తన పేరును నిలు పుకున్నారు. ఇండియన్ ఆయిల్, సా మాజిక బాధ్యతతో కలిగిన కార్పొరే ట్‌గా, క్రీడాకారులను నియమిం చుకోవడం, వర్ధమాన ప్రతిభావం తులకు స్పోర్ట్స్ స్కాలర్‌షిప్ లను అం దించడం, ప్రధాన క్రీడా ఈవెంట్‌లను స్పాన్సర్ చేయడం ద్వారా క్రీడలను చురుకుగా ప్రోత్సహించింది. సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా క్రీడలకు విశిష్ట సేవలందించినందుకు ప్రతిష్టాత్మకమైన ‘రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్’ తో కార్పొరేషన్ ప్రయత్నాలు గుర్తించబడ్డాయి. స్కాలర్‌షిప్ పథకంలో భాగంగా ఇండియన్ ఆయిల్ 19 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న యువ ప్రతిభావంతులను గుర్తించడం, మద్దతు ఇవ్వడం చేస్తుంది. భవిష్యత్తు లో క్రీడలలో ఎదగడానికి అవసరమైన వనరులను అందుకుంటారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ ఉమా తులి, అమర్ జ్యోతి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత దీపా మాలిక్, ఇండియన్ ఆయిల్ ఫంక్షనల్ డైరెక్టర్లు వీ సతీష్ కుమార్, డైరెక్టర్ (మార్కెటింగ్), సుక్లా మిస్త్రీ, డైరెక్టర్ (రిఫైనరీస్), డైరెక్టర్ (ఆర్‌డడి హెచ్‌ఆర్) అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న డైరెక్టర్ (పీడబీడీ) సుజోయ్ చౌదరి, డైరెక్టర్ (పైప్‌లైన్స్) ఎన్ సెంథిల్ కుమార్, ఐవోసీ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.